సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 20 | జనవరి | 2025 | పేజీలు : 19


## శ్వేతార్క గణపతి ఆలయంలో ఉత్తర నక్షత్ర పూజలు



3 లో





# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిగా ఉండాలి

- నిష్పక్షపాతంగా వార్తా కథనాలు రావాలి
- పత్రికలు ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలి
- ప్రజా సమస్యల పరిష్కారంలో సూర్య పత్రిక ముందంజ
- తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య
- కోటగుళ్ళ ఆలయ ప్రాంగణంలో
- సూర్య పత్రిక 2025 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ గణపురం జనవరి 19 మేజర్ న్యూస్: ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధి గా ఉండాలని నిష్పక్షపాతంగా వార్తా కథనాలు రావాలని మిగతా 2లో

# వైద్యుడు మనకి కనిపించే నిజమైన దేవుడు



- జిల్లా పోలీసుల సేవలు అభినందనీయం
- మంత్రి ధనసరి సీతక్క
- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 1500 మంది కి వైద్య పరీక్షలు
- గ్రామస్థులకు మందుల పంపిణీ
- 300 దుప్పట్లు, 10 వాలీబాల్ కిట్లు అందజేత

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి (గంగారం ), జనవరి 19: 'వైధ్యో నారాయణ హరి' వైద్యుడు మనకి కనిపించే నిజమైన దేవుడని పంచాయతీ రాజ్ , గ్రామీణ స్త్రీ , శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మహబూబాబాద్ జిల్లా గంగారం ఏజెన్సీ మండలంలో గంగారం బాలికల ఆశ్రమ పాఠశాల లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ... మారుమూల ప్రాంతాల్లో పోలీసులు వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని, వాతావరణ మార్పుల వల్ల మిగతా 2లో..

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

2 లో





## మారేడు గుండ చెరువుకు శాశ్వత నిర్మాణ పనులు

- నాణ్యత ప్రమాణాలతో శాశ్వత నిర్మాణ పనులు చేయాలి
- అధికారులు పనులను పర్యవేక్షించాలి
- శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క

4 లో

## నా కొడుకు మృతిచెందలేదు...?

- చత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్ర పోలీసులు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు
- దామోదర్ క్షేమంగానే ఉన్నాడా..?
- భూపాల పట్నం వెళ్లిన గ్రామస్తులకు తెలిసిన విషయాలు
- గంగ పేరుతో లేఖ బూటకమేనా?
- దామోదర్‌కు ఎన్ కౌంటర్ కు సంబంధం లేదు
- కుటుంబ సభ్యులు, తల్లి బతకవ్వ వెల్లడి

6 లో



## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ, జనవరి 19 , మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ మహానగరం లోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ అమ్మవారిని ఆదివారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కుటుంబ సభ్యులతో కలిసి దర్శించు కున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య కు ఆలయ ఈ.ఓ శేషుభారతి, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ముందుగా ఆలయంలో అమ్మవారికి ఎంపీ డా.కడియం కావ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం మహామండపంలో వేదపండితులు, అర్చకులు అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి మహదాశీర్వచనం నిర్వహించి తీర్ధ ప్రసాదములు అందజేశారు.



## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిగా ఉండాలి




మొదటి పేజీ తరువాయి..

పత్రికలు ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్ల ప్రాంగణంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ బచ్చు పురుషోత్తం, భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నాగపురి శ్రీనివాస్ గౌడ్ ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అంకం వినయ్ కుమార్ ల ఆధ్వర్యంలో సూర్య పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను డైరీలను సాయి చైతన్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాయి చైతన్య మాట్లాడుతూ సమస్యల వెలికితీతలో పత్రికలు వారదులుగా పనిచేస్తాయని, పాత్రికేయులు నిస్వార్ధంగా, స్వేచ్ఛగా, నిజాయితీగా పనిచేయాలని, పాత్రికేయులు సమస్యలను పరిష్కార దిశగా వార్తా సేకరణ విధానం ఉండాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సూర్యాపత్రిక ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, సీనియర్




జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్, బాలాజీ నవీన్ నల్లగొండ రాజు,జిల్లా రిపోర్టర్ లు సదానందం, రాజ కొమురయ్య, ఇంతియాజ్, సుధాకర్, గొర్రె ఎల్లయ్య, స్వరాజ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుడు మనకి కనిపించే నిజమైన దేవుడు



మొదటి పేజీ తరువాయి..

ప్రజలకు కొత్త రోగాలు వస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తల్లిదండ్రులు జన్మనిస్తే డాక్టర్లు మనకు పునర్జన్మనిస్తారని, ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు భరోసాగా ఉంటామన్నారు. పోలీసులు అంటే ప్రజలకు సేవ చేయాలని, శాంతిభద్రతలను కాపాడాలని అన్నారు.వరదల సమయంలో పోలీసుల సేవలు ఎంతో అభినందనీయం అని అన్నారు. ప్రజలకు తమేపుడు రుణపడి ఉంటామన్నారు. జిల్లాలోని మారుమూల మావోయిస్టు ప్రభావిత ప్రాంతం అయినా గూడూరు సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో గంగారం గ్రామం లో బాలికల ఆశ్రమ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరానికి చుట్టుపక్క గ్రామాల నుంచి ప్రజలు సుమారు 1500 మంది ఈ వైద్య శిబిరానికి హాజరయ్యారు. అన్ని విభాగాలలో నిపుణులైన వైద్యుల బృందం సహాయంతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా వృద్ధులకు దుప్పట్లు, యువతకు వాలీబాల్ కిట్లు, గ్రామస్థులకు మందులు పంపిణీ చేశారు.

### చదువును ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దు జిల్లా ఎస్పీ సుధీర్ రామా నాథ్ కేకన్

చదువును ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని చదువు ద్వారా మాత్రమే ఒక సాధారణ వ్యక్తి ఉన్నత స్థానానికి చేరుతారని తెలిపారు. ప్రజల సమస్యలు, అవసరాల కోసం, భద్రత కోసం జిల్లా పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమం,అభివృద్ధి కొరకే పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుందని తెలియజేసారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ప్రజా




శ్రేయస్సును ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మారుమూల గ్రామాల్లో అభివృద్ధికి చాలా దూరంగా బ్రతుకుతున్న వారిని అభివృద్ధి మార్గం వైపు పయనించేలా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు తమ గ్రామంలో కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరడమైనది. ఏదైనా సమస్య ఉంటే పోలీసులను సంప్రదించాలని, పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి ప్రజలు తమ ప్రశాంతమైన జీవితాన్ని శాంతియుత వాతావరణంలో గడిపేలాగా చూడడమే పోలీసుల ప్రధాన లక్ష్యం అని అన్నారు. చదువు, క్రీడల్లో ప్రతిభ కలిగిన యువకులను ప్రోత్సహించడానికి, పోలీస్ శాఖ అలాగే ప్రభుత్వం తోడుగా ఉంటుందని వారు పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు



నిర్వహించినట్లు తెలిపారు. ఇదేవిధంగా అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. గ్రామాల్లోని యువత బాగా చదువుకొని మంచి ఉద్యోగాల్లో చేరి, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని, తమ గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. మెగా వైద్య శిబిరం లో కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు భోజన సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.వైద్య సేవలు అందించడానికి వచ్చిన డాక్టర్ల బృందానికి మంత్రి సీతక్క చేతుల మీదుగా శాలువా కప్పి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, గూడూరు సీఐ బాబురావు, రూరల్ సీఐ సరవయ్య, బయ్యారం సీఐ రవి, డోర్నకల్ సీఐ రాజేష్, ఎస్.బి సీఐ చంద్రమౌళి, ఎస్.ఐలు,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహబూబాబాద్, నర్సంపేట డాక్టర్స్ బృందం, స్టాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యం పై సింగరేణి ప్రత్యేక దృష్టి

### ఓసి త్రీ పరిసర గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### నగరంపల్లి లో నిర్వహించిన వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

### 898 మందికి వైద్య పరీక్షలు



గణపురం రూరల్ జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యం పై సింగరేణి ప్రత్యేక దృష్టి సాధించిందని ఓసి త్రీ పరిసర గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని నగరంపల్లిలో ఓసి త్రీ పరిసర గ్రామాల ప్రజల కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని భూపాలపల్లి సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మొదట వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకర సమాజం కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంప్ ల నిర్వహణ అభినందనీయమని అన్నారు. కంపెనీలో పనిచేసే ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే కంపెనీ నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. ఈరోజుల్లో పని ఒత్తిడి, కుటుంబ పరమైన బాధ్యతల్లో పడి చాలామంది అనారోగ్యాల పాలవుతున్నారని, వారి సౌకర్యార్థం ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ వైద్య శిబిరంలో 17 విభాగాల్లో 898 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య,కేటీకే ఓసి త్రీ పిఓ భిక్షమయ్య, ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, పర్సనల్ మేనేజర్ మారుతి, డీజీఎం సివిల్ రవికుమార్, ఏజీఎం ఐ ఈ ఎస్ జ్యోతి, ఏ సి ఎం ఓ పద్మజ, ఏజెంట్ వన్ గ్రూప్ వెంకటరమణ, మేనేజర్ లు భాను ప్రసాద్ శ్రీనివాస్ జాకీర్ హుస్సేన్ తో పాటు సంక్షేమ అధికారులు సాయి కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.








## శ్వేతార్క గణపతి ఆలయంలో ఉత్తర నక్షత్ర పూజలు

వరంగల్ లీగల్ జనవరి 19:మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రం హనుమకొండ జిల్లా కాజీపేట విష్ణుపురిలో కొలువై ఉన్న స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో ఉత్తరా నక్షత్రాన్ని పురస్కరించుకొని దేవాలయ ప్రాంగణంలో కొలువై ఉన్న హరిహర సుత అయ్యప్ప స్వామి వారికి మాస పూజలు ఆదివారం నిర్వహించారు. తొలుత స్వామివారికి మంగళ స్నానం గావించి అనంతరం పంచామృత పంచవర్ణ, నవవిధ రసాలతో అభిషేకం చేసిన అనంతరం స్వామివారికి తాంత్రిక పద్ధతిలో తంత్రి గోలనకొండ శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి అలంకరణ, శేష హారతి నిర్వహించిన అనంతరం ధూప దీప నైవేద్యాన్ని గావించి,దేవాలయ ఇన్చార్జ్ చొక్కారపు శ్రీనివాస్ స్వామి ఆధ్వర్యంలో అర్చకులు ఆనంద్ కుమార్ త్రిపాఠి, రోహిత్ ఉపాధ్యాయ ,హరికృష్ణ స్వామి పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు పాక పవన్ కుమార్, వెంకట సాయి తేజ, వరికోల్ సాయి కుమార్, అరుణ్ రెడ్డి తదితర కార్యకర్తలు పూజ కార్యక్రమాల్లో తమ వంతు సహకారం అందించగా, దేవాలయ మేనేజర్ లక్క రవి, పిఆర్వో మనీ, గంటా శ్రీనివాసరావు, పద్మ, మనోజ్ త్రిపాటి తదితరులు భక్తులకు అన్నదానం నిర్వహించి, ప్రతి ఉత్తరా నక్షత్రానికి ఇదేవిధంగా స్వామివారికి పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

## కెనాల్ కాల్వకు సొంత నిధులతో

# మరమ్మతులు చేయించిన ఎమ్మెల్యే

### ఘటనా స్థలంలో మరమత్తులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నెల్లికుదురుజనవరి19 మేజర్ న్యూస్(సూర్య) : ధాన్యం పండించే రైతుకు పంట సాగు సమయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా రైతులకు అండగా నిలుస్తుందని కాంగ్రెస్ డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ అన్నారు. ఆదివారం ఇనుగుర్తి మండల శివారు మీట్యా తండా సమీపంలో ఉన్న కెనాల్ కాలువ తెగిపోవడంతో మండలంలో నివివిధ గ్రామాలకు తండాలకుకెనాల్ నీరు వృధా పోవడంతోఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులుజెసిబి సహాయంతోమరమ్మత్తులు చేశారు. అనంతరం బాలాజీ నాయక్ మాట్లాడుతూ యాసంగి పంట నీరువదలడంతో కెనాల్ కాలువలోచెత్తపేరుకు పోయి కెనాల్ తెగిపోయిందని ఎమ్మెల్యే మురళి నాయక్ దృష్టికి తీసుకెళ్లామని,కెనాల్ టెండర్ వేసినప్పటికీనిధులు రావడానికి ఆలస్యం అవుతుందనిఎమ్మెల్యే తన సొంత నిధులతో మరమ్మతులుచేయించారనిఅన్నారు. రైతుల ఇబ్బందిని గుర్తించి వెంటనే స్పందించి నందుకు ఎమ్మెల్యేకుమండల రైతాంగం, నాయకులుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోకిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులుపెరుమాండ్ల గుట్టయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుమద్ది రాజేష్,గుగులోతు సురేష్ నాయక్ తదితరులు ఉన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు..

### ఇది నిరంతర ప్రక్రియ

**దరఖాస్తు చేసుకోని వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తాం**

**అసత్య ప్రచారాలు నమ్మొద్దు: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 20 (మేజర్ న్యూస్): అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంధించుటకు చర్యలు తీసుకొంటున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పరిశీలనకు వచ్చే అధికారులు, సిబ్బందికి, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్ పై స్వీకరించిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, పరిగణనలోకి తీసుకుంటామని, మిస్ అయిన దరఖాస్తు దారుడు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు. ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగి దరకాస్తూ చేయని వారు దరకాస్తూ చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## క్షేత్రస్థాయిలో సర్వేలను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్



నర్సంపేట, జనవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): ఆదివారం దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామం లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సర్వే నిర్వహణ కోసం అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు అందరూ సర్వే కి సహకరించాలని, అర్హులందరికీ పథకాలు అందే విధంగా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిసిఓ రామ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, ఎమ్మార్వో తదితరులు ఉన్నారు.

## మారేడు గుండ చెరువుకు

# శాశ్వత నిర్మాణ పనులు



### నాణ్యత ప్రమాణాలతో శాశ్వత నిర్మాణ పనులు చేయాలి

### అధికారులు పనులను పర్యవేక్షించాలి

### శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క



వెంకటాపూర్ (రామప్ప) జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: నాణ్యత ప్రమాణాలతో మారేడు గుండ చెరువు శాశ్వత నిర్మాణ మరమ్మతు పనులు చేపట్టాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. వెంకటాపూర్ మండలం లోని లక్ష్మీ దేవి పేట గ్రామంలో 2 కోట్ల 86 లక్షల రూపాయల తో మంజూరు అయిన మారేడు గుండ చెరువు శాశ్వత నిర్మాణ పనులను మంత్రి సీతక్క ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత రెండు ఏళ్ల క్రితం అకాల వర్షాల తో మారేడు గుండ చెరువు కట్ట పూర్తిగా తెగి ప్రాణ నష్టం తో పంటలు కూడా పూర్తి గా దెబ్బ తినడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలతో పనులు చేయాలని తెలిపారు. అధికారులు ఎప్పటి కప్పుడు పనులను పర్యవేక్షించాలని లేక పోతే అధికారుల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాకాలం లోపు రైతులకు అందుబాటు లోకి తీసుక రావాలని అలసత్వం వహిస్తే సహించేది లేదని మంత్రి అధికా రులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఐఏఎస్, ఏఎస్పీ ఏటూరు నాగారం,సంబంధిత అధికారుల తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### గ్రామ సభల్లోనూ దరఖాస్తులు చేసుకోవచ్చు

### రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, జనవరి 19 ,మేజర్ న్యూస్ సూర్య: అర్హత కలిగిన వారందరికి రేషన్ కార్డులను అందజేస్తామని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ కార్డు జారికి సంబంధించి అర్హత కలిగిన ప్రతీ వ్యక్తి కి కార్డులు అందజేస్తామన్నారు.గ్రామ సభల్లో, వార్డుల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. ప్రజాపాలన ఫారములతో పాటు ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించ కపోయినా గ్రామాలు, వార్డుల్లోకి వచ్చే అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకొని ప్రజా పాలన ఆన్లైన్ లో రాని వారు కూడా గ్రామ సభల్లో, ప్రజా పాలన సేవా కేంద్రాల్లో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఈ నెల 26 న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త ఆహార భద్రత కార్డు లకు అర్హులైన లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన కు గురి కావద్దన్నారు.

# ప్రజా సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన కలెక్టర్



గీసుకొండ ,జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందే విధంగా పకడ్బందీగా సర్వేను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. ఆదివారం వరంగల్ జిల్లా గీసుకొండ మండలం వంచనగిరి, ఉకల్ హావేలి గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్ర స్థాయిలో సర్వే బృందాల పనితీరును తనిఖీ చేసి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హత కలిగిన లబ్ధిదారులను అందించేందుకు సర్వే లో తప్పులు లేకుండా బాధ్యతతో పారదర్శకంగా



నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలంటూ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి, వారికి ఉన్న వ్యవసాయ భూమి, కుటుంబ సభ్యుల వివరాలు, పథకాలకు అర్హత వంటి అంశాలను కలెక్టర్ సర్వే బృందాలతో కలిసి పరిశీలించారు. సర్వే ప్రక్రియలో ప్రజలను స్థానిక నాయకులను భాగస్వాములుగా చేసి, ప్రజలతో నేరుగా మమేకమవడం ద్వారా తగిన సమాచారం సేకరించాలని, ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా చూడటమే మన కర్తవ్యమని కలెక్టర్ తెలిపారు. సర్వేలో జాప్యం లేకుండా త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.రైతు భరోసా పథకం ద్వారా చిన్న రైతులకు, పేద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో గృహిణులకు నివాసాలను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సంక్షేమాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో, మునిసిపల్ వార్డులలో పరిశీలనకు వచ్చే అధికారులు, సిబ్బందికి, పంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులను స్వీకరిస్తామని పేర్కొన్నారు. గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్ పై స్వీకరించిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, పరిగణనలోకి తీసుకుంటామని, మిస్ అయిన దరఖాస్తుదారుడు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు. ఇది నిరంతర ప్రక్రియ అని అర్హత కలిగి దరఖాస్తు చేయని వారు దరఖాస్తు చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జెడ్పిసిఓ రామ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, మండల ప్రత్యేక అధికారులు, ఎమ్మార్వోలు , ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.





# వర్షాకాలం నాటికిచుక్క నీరు నిలవకుండా చేసే భాధ్యత నాది

### అధికారుల పనీతిరు, ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి

### 53వ డివిజన్ పర్యటనలో

### ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ ప్రతినిధి జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: వచ్చే వర్షాకాలం నాటికి నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీలలో వర్షపు నీరు నిలవకుండా చేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజు 53 వ డివిజన్విజయ గణపతి కాలనీ, విద్యారన్యపురి, శంకర్ నగర్ లో పర్యటించారు. కాలనీల్లో ప్రధాన సమస్యలుగా ఉన్న సైడ్ డ్రైనేజీ, అంతర్గత రోడ్ల నిర్మాణం పై ప్రత్యేక దృష్టితో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కాలానిలో ప్రదానంగా ఉన్న మూడు సీసీ రోడ్లకు, సైడ్ డ్రైన్ లను నిర్మించాలని కాలనీ వాసులు కోరగా వెంటనే సంబంధిత అధికారులను అంచనా వేసుకుని ప్రణాళికలు తీసుకురావాలని ఆదేశించారు. స్థానికంగా కాలానివాసులు కమ్యూనిటీ హల్ ఏర్పాటుకు సహకరించాలని కోరగా నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ. 10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నగరంలో ఇప్పటికే ప్రధాన కాలనీలలో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తు వస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఏ ఆఫీసియల్ మెంబర్ పల్లకొండ సతీష్, డివిజన్ కంటెస్ట్ కార్పొరేటర్ కావ్య మహేందర్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి,కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, నర్సయ్య, రఘుపతి, రవీందర్, చారి, యుత్ నాయకులు మనీషా, అరుణ్, బాన్ని, అనిల్, రాజీర్, అవినాష్, రాజేష్, చందు తదితరులు పాల్గొన్నారు.





# కడియంను విమర్శిస్తే సహించేది లేదు



హనుమకొండ ప్రతినిధి జనవరి 19 సూర్య న్యూస్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ కొత్తకొండ వీరభద్ర స్వామి దర్శనానికి విచ్చేసిన పల్లా రాజేశ్వర్ రెడ్డి దర్శనం చేసుకొని తిరిగి వెళుతూ కూడా పల్లా నివాసం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కడియం శ్రీహరి ని తలుచుకోవడం విడ్డూరం అని విమర్శించారు. కడియం శ్రీహరి మీద పల్లా ప్రతీసారి పార్టీ పిరాయింపు అని విమర్శించడం తప్పా మరోమాట కూడా మాట్లాడటం లేదని మండిపడ్డారు. అసలు పార్టీ ఫిరాయింపులు మొదలు పెట్టిందే మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అని సద్దాం హుస్సేన్ గుర్తు చేశారు. మండల అభివృద్ధి కోసం కడియం శ్రీహరి గారు వరంగల్ ఎంపీ కావ్య ఇటీవల మండల కాంప్లెక్స్ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో 40 కోట్ల రూపాయల నిధులను, మంజూరు చేయించడం, గొల్లకృష్ణం పల్లి కస్తూరి బాయి కళాశాల నిర్మాణానికి 3 కోట్ల రూపాయలు, మంజూరు సీసీ రోడ్ల నిర్మాణానికి రూ 28 లక్షల నిధులు మంజూరు చేసిన విషయం గమనించాలని తెలిపారు.అంతేకాకుండా చిల్పూర్, వేలేరు మండలానికి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 52 కుంటలకు చెరువులకు సాగునీరు అందించడంలో కాంట్రాక్టర్లను అధికారులను పరుగులు పెట్టిస్తున్నరని తెలిపారు.నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయాలని సుమారు 700 కోట్ల రూపాయలు అనతి కాలంలోనే తీసుకొని వచ్చి ప్రజల మెప్పు పొందారని,ఇట్టి విషయం గురించి బహిరంగా చర్చకు సిద్ధమా అని పల్లా రాజేశ్వర్ రెడ్డి కి మరియు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులకు సద్దాం హుస్సేన్ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కారం శ్రీనువాస్ రెడ్డి, జిల్లా నాయకులు పిన్నింటి తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ దండ బుచ్చి రెడ్డి, గొల్లకృష్ణపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కనిపర్తి సంపత్, దుర్గరాజు, మండల యూత్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ బైరి అనిల్, కూరపాటి శ్రీకాంత్, ఆసిఫ్,సలీమ్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు

**ఖబర్దార్ పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**ఇళ్లు అలుకగానే పండుగ అయినట్టు శంకుస్థాపన చేయగానే అభివృద్ధి జరిగినట్టు కాదు పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్**



## పోలీస్ పెట్రోలింగ్ లో పట్టుబడ్డ వడ్లదొంగలు

**ఎస్ఐ రమేష్ బాబు**

**8 మంది పై కేసు నమోదు చేసిన ఎస్ఐ**



నెల్లికుదురు జనవరి 19 మేజర్ న్యూస్(సూర్య): పోలీసులు నిర్వహిస్తున్న పెట్రోలింగ్ లో భాగంగా వడ్ల దొంగలు పట్టుబడ్డారని ఎస్సై రమేష్ బాబు అన్నారు.ఆదివారం మండలంలోని మేచరాజుపల్లి గ్రామం వద్దఅనుమానాస్పద వాహనాన్ని తనిఖీ చేసిదొంగలించిన50 వడ్ల బస్తాలనుఅదుపులోకి తీసుకొని 8 మందిపైకేసు నమోదు చేశారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారంఅశోక లైలాండ్ వాహనం అతివేగంగా వెళ్లడంతో వాహనాన్ని ఆపి డ్రైవర్ హలవత్ సాగర్ ని విచారించగాకేసముద్రం మార్కెట్లో వడ్లనుబానోతురాము,బానోతు నెహ్రూలకు అమ్ముతు న్నట్లు చెప్పాడని అన్నారు.వారిని విచారించగామహబూబాబాద్ జిల్లాలో మేచరాజుపల్లి లో 50బస్తాలు,తొర్రూర్ లో 30,పూసపెల్లిలో 30,ఇనుగుర్తి లో 20బస్తాల చొప్పున4 దొంగతనాలు చేసినట్లుతెలిపారని అన్నారు.దొంగిలించిన వారిలోఐదుగురు మైనర్ లో ఉన్నట్లు,మొత్తం ఎనిమిది మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు.ఎస్సై వెంట వారి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో ములుగు నియోజకవర్గం అభివృద్ధికి దూరం

**నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన మంత్రులు పొన్నం, సీతక్కలకు కృతజ్ఞతలు**

**మంత్రిసీతక్క కృషితోనే నియోజకవర్గానికి నిధులవరద**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్**



ములుగు ప్రతినిధి , జనవరి 19 ( మేజర్ న్యూస్ సూర్య) : బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ములుగు నియోజకవర్గం అభివృద్ధికి దూరమైందని, మంత్రి సీతక్క చొరవతో అభివృద్ధిలో దూసుకుపోతోందని కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్య క్షులు పైడాకుల అశోక్ అన్నారు. ములుగు, మంగపేటలో బస్టాండ్ నిర్మాణం, ఏటూరునాగారంలో బస్ డిపో నిర్మాణానికి గాను నిధులు మంజూరు చేసినందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పైడాకుల అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు చేరువవుతున్నాయన్నారు. నియోజకవర్గానికి నిధులు తీసుకురావడంలో మంత్రి సీతక్క తీవ్రంగా కృషి చేస్తున్నారని, రాష్ట్రస్థాయిలోనే ములుగును అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారన్నారు. మల్లంపల్లి మండల ఏర్పాటుతోపాటు ఏటూరునాగారం డిపో నిర్మాణానికి రూ. 6.28 కోట్లు, ములుగులో ఆదునిక బస్ స్టాండ్ నిర్మాణానికి రూ. 5.11 కోట్లు, మంగపేట బస్సు స్టాండ్ నిర్మాణానికి రూ. 51 లక్షలు మంజూరి చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ములుగు మున్సిపాలిటీలను సాధించుకోవడంలో ప్రభుత్వ సహకారం మరువలేనిదన్నారు.

## నాకొడుకు మృతిచెందలేదు...?

తాడ్వాయి జనవరి19 మేజర్ న్యూస్ సూర్య: నాకొడుకు దామోదర్ మృతిచెందలేదు..? చతిస్గడ్ పోలీసులు తెలంగాణ రాష్ట్ర ఉన్నత పోలీస్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని బూటకపు వదంతులు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయని కుటుంబ సభ్యులు తెలిపారు. మండలంలోని కాల్వపెల్లిని ఆదివారం విలేకర్లులు సందర్శించారు. దామోదర్ ఇంటికివెల్లి తల్లి బతకవ్వ, కుటుంబ సభ్యులను దామోదర్ ఎన్ కౌంటర్ అయ్యాడని తెల్సింది నిజమేనా? అనిఅడిగ్గా భూపాలపట్నం వెల్లివచ్చాం అక్కడి ఎస్పిని అడిగితె ఇప్పటివరకు మృతిచెందిన సమాచారం లేదని..అవన్నీ చత్తీష్ గడ్ నుంచి వచ్చిన అపోహలె ఆవిషయం సోషల్ మీడియా లొ వైరల్ అయిందని తెలిపారు. దామోదర్ అడవిలొ భద్రంగా ఉన్నట్లు మాకు తెల్సిందన్నారు.?గంగా పేరుతొ మీడియాకు విడుదల చేసినలేఖ బూటకమని కుటుంబ సభ్యులు అన్నారు. బడేదమోదర్ కు ఎలాంటిహని జరుగదని, హనీజరిగితె రాష్టప్రభుత్వం అల్లకల్లోలం అవుతుందన్నారు. దామోదర్ చీకట్లొఉన్నప్రజలకు వెలుగునిచ్చే సూర్యడని ఈవిషయం సమాజానికి తెలుసన్నారు.38 ఏండ్లపోరుబాటలొ ఏన్నోలోటుపాట్లను ఎదుర్కోని శత్రువుల దాడిని తిప్పికొట్టిన ఘనుడన్నారు. అందుకే రాష్ట్రపార్టీ దామోదర్ ను బాస్ గ ఎంచుకున్నారని, తెలిపారు. శని ,ఆదివారం లలో దామోదర్ పైవచ్చిన వదంతులను నమ్మకం లేదన్నారు. భూపాలపట్నం వెల్లితెల్సుకుని వచ్చామని తెలిపారు. దామోదర్ ప్రజలమనిషని ప్రజలె కాపాడుతారని ధీమావ్యక్తం చేశారు. మీడియా కూడ నిజ నిజాలు తెల్సుకోవాలని సూచించారు. తెలంగాణ పోలీస్ ఉన్నత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి సమాచారం ధ్రువీకరించలేదు.

## మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిని వెంటనే అరెస్ట్ చేయాలి

**పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఎంఆర్పిఎస్, ఎంఎస్పి నేతలు**



పరకాల, జనవరి 19, మేజర్ న్యూస్ సూర్య: మంద కృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మాహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి ని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఎంఆర్పిఎస్, ఎంఎస్పి నాయకులు పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ మాట్లాడుతూ మాల సామాజిక వర్గం, మాల మేధావులు కొంత వర్గీకరణ పట్ల సానుకూలంగా ఉన్న వారిని ఎస్సీ వర్గీకరణ కు మద్దతు ఇస్తే కుల బహిష్కరణ చేయాలని హెచ్చరిస్తూ మాల మాదిగల మధ్య చిచ్చు రగిలిస్తూ మంద కృష్ణ మాదిగ పై హత్యాయత్నానికి కొంత మంది మాల స్వార్థపరులను ఉసుగొలుపుతున్న పసుల రాంమూర్తిని వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని అవసరమైతే రాష్ట్ర బంద్ కు పిలుపునిస్తామని ఏకు శంకర్ తెలిపారు. కార్యక్రమంలో మదిగ డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోకిల రవిమాదిగ, మాదిగ కళా మండలి జిల్లా కార్యదర్శి రామంచ రాజేందర్ మాదిగ, వేల్ప రమేష్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి




## అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

## గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 19,మేజర్ న్యూస్ (సూర్య ): రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫీల్ వెరిఫికేషన్, గ్రామ సభల పై ఆదివారం ఐడిఓసి లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో సీఈఓ పురుషోత్తం ,ఆర్ డి ఓ,తహసీల్దార్ లు , వ్యవసాయ శాఖ అధికారి , సివిల్ సప్లై, ఎంపిడిఓ, వ్యవసాయ అధికారులు, ఎంపీవో లు, లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వే పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభ లకు విస్తృత ఏర్పాట్లు చేయాలని గతంలో నిర్వహించిన ప్రజపాలన గ్రామసభల మాదిరిగానే 21 నుండి చేపట్టే గ్రామ సభలను నిర్వహించాలని,ప్రతీ రోజు ఒక గ్రామ పంచాయతీ లో మాత్రమే గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేయడం జరుగుతుందని రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు అందించడం జరుగుతుందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ నెల 21 నుంచి 24 వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడం తో పాటు ప్రజాపాలన లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామాజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని , రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని ఇప్పటికే , గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. ఇంకా మిగిలిన ఫీల్ వెరిఫికేషన్ రేపటి లోగా పూర్తి చేయాలి,గ్రామ సభలో కలెక్ట్ చేసేటప్పుడు హెడ్ ఆఫ్ ద ఫ్యామిలి నంబర్, పేర్లు, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్ అడ్రస్ తీసుకోవాలి. ఎవరిదైనా పేర్లు మిస్ అయితే ప్రజాపాలన మీ సేవ కేంద్రాల లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతిదీ రిజిష్టర్ లో నమోదు చేయాలని,ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభల లో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తుల ను కూడా పరిశీలించాలని సూచించారు.జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని రేషన్ కార్డుల మంజూరికి దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాల కే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డిఓలు గణేష్, కృష్ణవేణి, డిఆర్డిఓ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిహెచ్ఓ మరియన్న, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిపిఓ హరిప్రసాద్, డిఏఓ విజయనిర్మల, వివిధ మండలాల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమిషనర్లు తహశీల్దార్ లు,ఎం.పి.డి.ఓ.లు, తదితరులు పాల్గొన్నారు.



# సిటి ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం ఓవరాల్ ఛాంపియన్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ వార్షిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025లో సిటి ఆర్మ్డ్ రిజర్వ విభాగం 125 పతకాలను గెలుచుకోని ఓవరాల్ చాంఫియన్ షిప్ సాధించగా, ఈస్జోన్ 51, సెంట్రల్ జోన్ 50, వెస్జోన్ 19, ఇతర విభాగాల జట్టు 21 పతకాలను గెలుచుకున్నారు. ఈ నెల 17వ తేది తారీకు నుండి మూడురోజుల పాటు హనుమకొండ జవహర్లాల్ నేహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్న వరంగల్ కమినరేట్ పోలీసుల క్రీడలు ఆదివారం విజయవంతంగా ముగిసాయి. ఈ క్రీడల ముగింపు రోజైన నేడు నిర్వహించిన ముగింపు వేడుకలకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ జట్టు, డిసిపి అధికారుల జట్ల మధ్య నిర్వహించిన టంగ్ ఆఫ్ వార్ పోటీ నిర్వహించగా సిపి 2బూ1తో విజయం సాధించింది. అనంతరం ఈ క్రీడల్లో విజయం సాధించిన పోలీస్ క్రీడాకారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిరంతరం విధినిర్వహణలో వుండే పోలీసులకు ఈ క్రీడలు ఉల్లాసాన్ని కలిగించాయని. ఈ క్రీడల్లో రాణించడం ద్వారా దేహదారుడ్యంతో పాటు, ఆరోగ్య సమస్యలు దరిచేరవని. అలాగే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు ఇక్కడ ఏస్థాయిలో క్రీడల్లో తమ ప్రతిభ కనబరచారో అదే స్థాయిలో త్వరలో జరగబోవు రాష్ట్రస్థాయిలో పోలీస్ క్రీడల్లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించాలని పోలీస్ కమిషనర్ క్రీడాకారుకు సూచించారు. ఈ కార్యక్రమ ములో డిసిపిలు షేక్సలీమా, రాజమహేంద్ర నాయక్, రవీందర్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, ఏ.ఎస్పీ చేతన్తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు,ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలతో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.









# ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలను అందజేస్తాం

**అర్హుల ఎంపిక అత్యంత కీలకం**

**లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ అర్బన్, జనవరి 19, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలను అందజేస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లాలోని శామీర్పేట్, పసరమడ్ల గ్రామ పంచాయతీల్లో, బచ్చన్నపేట, నర్మేట మండల పరిధిలో, అలాగే మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో గల ఇందిరమ్మ కాలనీలో నాలుగవ రోజు కొనసాగుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ క్షేత్రస్థాయిలో సందర్శించి, నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత మేరకు సర్వే జరిగింది, ఎన్ని ఇళ్లు పూర్తయ్యాయి వంటి తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సమస్యలపై ఆరా తీసి, సందేహాలను నివృత్తి చేసి, భరోసా కల్పించారు. ఈ సర్వే ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్దేశిత గడువు నేటి లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. పథకాల అమలులో సమన్వయంతో వ్యవహరించాలని, లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని, దీనిపై ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని ప్రజల్లోకి విస్తృత ప్రచార కార్యక్రమాల ద్వారా తీసుకెళ్లాలని తెలిపారు. నిర్లక్ష్యానికి ఆస్కారం లేకుండా లబ్ధిదారుల ఎంపిక ముసాయిదా జాబితాను రూపొందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతోందని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో అభ్యంతరాలను, ప్రజాపాలన సేవా



కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు కొత్త సభ్యుల చేర్పులకు దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులను అందజేస్తామని, కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డుల్లో ఎవరైనా కుటుంబ సభ్యులు లేని వాటి దరఖాస్తులను, అదే విధంగా గతంలో మీ-సేవా కేంద్రాల్లో కొత్తగా కుటుంబ సభ్యుల చేర్పుల కోసం మ్యుటేషన్స్ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, ప్రజాపాలన సేవా కేంద్రంలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా క్షుణ్ణంగా సర్వే జరుగుతోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే జిల్లాలో వంద శాతం పూర్తయ్యిందని, ఎంపిడిఓ, మునిసిపల్ కమిషనర్ లాగిన్ లలోని సూపర్ చెక్ లు కూడా పూర్తయినట్లు వెల్లడించారు. గ్రామ సభలను నిర్వహించి, వాటిలో లబ్ధిదారుల ముసాయిదా జాబితాను ప్రదర్శిస్తామని, అందులో ఏమైనా అభ్యంతరాలు వస్తే ఖచ్చితంగా స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఇంకా ఎవరైనా మొత్తానికే అర్జీ చేసుకోని వారు ఉంటే ప్రజాపాలన సేవా కేంద్రాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూరే విధంగా పారదర్శకంగా ఈ సర్వే



చేపట్టినట్లు తెలిపారు. అదే విధంగా ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.రైతు భరోసా కింద సాగుకు అనువుగా లేని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు . పరిశీలనలో మండల ప్రత్యేక అధికారి రామారావు నాయక్, తహసీల్దార్ హుస్సేన్, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# క్షేత్ర స్థాయిలో సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**రెండు గ్రామాలలో సర్వే పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ**

చిట్యాల, జనవరి19 మేజర్ న్యూస్: గ్రామాలలో నిర్వహిస్తున్న లబ్ధిదారులు ఎంపిక సర్వేలో పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ఆదివారం మండలంలోని లక్ష్మీపూర్ తండ, తిరుమలాపూర్ గ్రామాలను జిల్లా కలెక్టర్ రాహల్ శర్మ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో క్షేత్ర స్థాయిలో సర్వే పకడ్బందీగా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చెయ్యాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అపోహాలకు తావు లేకుండా అర్హూలను ఎంపిక సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ నల్లబెల్లి హేమ, ఎంపీడీవో జయశ్రీ, రెవెన్యూ ఇన్స్ పేక్టర్ రాజు, ఏఈఓ రమణ కుమార్, పంచాయితీ కార్యదర్శులు సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# నేడు ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ సూర్య జిల్లా ప్రతినిధి, జనవరి 19: ఈ నెల 26 నుండి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) సంబంధించి ఇంటింటి సర్వే నేపథ్యంలో జిల్లాలోని అధికారులందరూ క్షేత్రస్థాయి పరిశీలనలో నిమగ్నమై ఉన్నందున సోమవారం ఈ నెల 20న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించగలరని కోరుతూ, సోమవారం రోజు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయానికి వినతులతో రావొద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## అమెజాన్ సీడ్స్ ఆధ్వర్యంలో

# మిర్చి రైతు క్షేత్ర ప్రదర్శన




కన్నాయిగూడెం,జనవరి 19(మేజర్ న్యూస్ సూర్య ): అమెజాన్ సీడ్స్ మిరప ఏజెడ్సీ (ఆోఇ )896 రకం రైతు క్షేత్ర ప్రదర్శనను ఆదివారం రోజున ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ముప్పనపల్లి గ్రామానికి చెందిన రైతు తిప్పనపల్లి రాజు సాగు చేసిన మిరప చేనులో వ్యవసాయ క్షేత్ర ప్రదర్శనను నిర్వహించారు. ఇట్టి క్షేత్ర ప్రదర్శనకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు 250మంది పాల్గొన్నారు.అనంతరం హారిక ఫర్టిలైజర్ యజమాని అబ్బు సతీష్ మరియు వరంగల్ డిస్ట్రిబ్యూటర్ లక్ష్మి ఏజెన్సీ మరియు ఆవుల కృష్ణ కంపెనీ ప్రతినిధులు రీజనల్ మేనేజర్ శ్రీహరి పాల్గొన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ అమెజాన్ సీడ్స్ కొత్త రకం ఏజెడ్సీ 896(ఆోఇ) విత్తనాలు ప్రతికూల వాతావరణాన్ని అధికమించి, ముడత, తెగుళ్లు, నల్లిని తట్టుకుని రోగనిరోధక శక్తిని కలిగి కాయ పొడవు, మంచి రంగు కలిగి ఉండి అధికదిగుబడులతో లాభానిచ్చే రకం అని తెలిపారు. అలాగే మిరపపంట తెగుళ్లను తట్టుకునే జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, పలువురు రైతులు




పాల్గొన్నారు.

# దామరకుంటలో ఉచిత వైద్య శిబిరం



కాటారం, జనవరి 19, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం దామరకుంట గ్రామంలో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు ఆదేశాల మేరకు శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో పటేల్ ఐ కేర్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కంటి వైద్య శిబిరాన్ని తాజా మాజీ సర్పంచ్ బాసాని రఘువీర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనగంటి తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రారంభించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 122 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, ఐ డ్రాప్స్ అందజేశారు. సుమారు 78 మంది రోగులకు ఆపరేషన్ నిమిత్తం రేకుర్తికి తరలించనున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్య సేవలు అందిస్తున్న పటేల్ ఐ కేర్ బృందాన్ని స్థానికుల అభినందించారు. ఈ కార్యక్రమంలో బాసాని రఘువీర్, ఎనగంటి తిరుపతి రెడ్డి, కోడిపెల్లి రాము, జిల్లెల సాగర్, పొనగంటి రవితేజ, మోతి నారాయణ, కోడిపెల్లి సాగర్,



గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

స్టేషన్ ఘనపూర్,జనవరి19,మేజర్ న్యూస్ (సూర్య): రేషన్ కార్డుల దరఖాస్తుదారుల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అధికారులకు సూచించారు. ఆదివారం స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వేను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు గురించి దరఖాస్తు చేసుకున్న వారి పూర్తి వివరాలు సేకరించాలని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వస్తుందని పేర్కొన్నారు.ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ఇప్పటి వరకు ఎన్ని సర్వే చేశారు అని అధికారులను అడిగే తెలుసుకున్నారు. సెలవు రోజు కూడా పకడ్బందీగా సర్వే చేస్తున్న అధికారుల పని తీరుకు ఆదనపు కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీపీవో నాగపూరి స్వరూప, తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీవో విజయశ్రీ,ఎంపీవో నర్సింగరావు,మండల వ్యవసాయధికారి చంద్రన్ కుమార్, పంచాయతి కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్వర్ పాషా కుటుంబానికి

## వోల్వో ట్రక్ డ్రైవర్ల ఆర్థిక సాయం



గణపురం, జనవరి జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలంలోని ఓ సి త్రీ లో ఇటీవల జరిగిన వోల్వో ట్రక్ ప్రమాదంలో మృతి చెందిన ట్రక్ డ్రైవర్ అన్వర్ పాషా కుటుంబానికి ఓసి త్రీ లో పనిచేసే మూడు షిఫ్టుల్లో పనిచేసే ట్రక్ డ్రైవర్లు కలిసి రూ. 86వేల ను ఆదివారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఓ సి త్రీ యూనియన్ నాయకులు ట్రక్ డ్రైవర్ లు అన్వర్ పాషా కుటుంబాన్ని ఈ సందర్భంగా పరామర్శించారు. ఈ సందర్భంగా 80, వేలను అన్వర్ భార్య యాకుబి కుమారులు అసిన్ అరిన్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓసి త్రీ యూనియన్ నాయకులు అధ్యక్షులు మాచర్ల కనకయ్య రవి దేవేందర్ బాలకృష్ణ సురేందర్ అశోక్ శశి కుమార్ సతీష్ సందీప్ సురేష్ కుమార్ రెడ్డి యాకుబ్ ఉపేందర్ దీపక్ పటేల్ తదితరులు పాల్గున్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న ఏఎస్పీ దంపతులు



మంగపేట, జనవరి 19, సూర్య (మేజర్ న్యూస్): మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి వారిని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శేష వస్త్రాలు అందజేశారు. అనంతరం స్వామి వారి మరియు ఆలయ విశిష్టతను వివరించారు. ఏఎస్పీ వెంట మంగపేట ఎస్ ఐ టివిఆర్ సూరి మరియు ఆలయ అర్చకులు, సిబ్బంది శేషు, అజయ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.


# ఎక్కడ పనిచేసినా కోటగుళ్ల తో ప్రత్యేక అనుబంధం

### ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

### తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్

### కోట గుళ్ళ లో సాయి చైతన్య, కీర్తి దంపతుల ప్రత్యేక పూజలు

గణపురం, జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: వృత్తిరీత్యా ఎక్కడ పనిచేసినా కోటగుళ్లతో ప్రత్యేక అనుబంధం ఉంటుందని ఆలయ అభివృద్ధిలో ఎల్లవేళలా పాలుపంచుకుంటామని ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సాయి చైతన్య, కీర్తి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ





అర్చకులు జూలపల్లి నాగరాజు, వేద పాఠశాల విద్యార్థి అఖిల్ సాయి లు, కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. గత సంవత్సరం ఆలయ ప్రాంగణంలో నందీశ్వరుని సాయి చైతన్య, కీర్తి దంపతులు తమ సొంత ఖర్చులతో ప్రతిష్టించారు, అనంతరం మొదటిసారి దంపతులు ఆలయాన్ని సందర్శించి మొదట గణపతి పూజ నిర్వహించిన అనంతరం నందీశ్వరునికి, గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించి శ్రీ భవానీ మాతకు పట్టు వస్త్రాలు చీరే సారె సమర్పించారు. అనంతరం పూజ కార్యక్రమాల అనంతరం అర్చకులు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పట్టువస్త్రాలు పూలమాలలతో సాయి చైతన్య, కీర్తి దంపతులను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.





# హిందూ ముస్లింలు సోదర భావంతో మెలగాలి

### వెలిశాలలో మా మసీదుకు రండి

### ప్రోగ్రాంలో పాల్గొన్న ఎమ్మెల్యే జి ఎస్ ఆర్

టేకుమట్ల జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: సమాజంలో హిందూ ముస్లిం క్రైస్తవులు అందరూ సమానమేనని, ఒకరి మతాన్ని ఒకరు గౌరవించడమే ప్రజాస్వామ్యంలో ఉన్న గొప్పతనం అని, ఏ రూపంలో కొలిచిన దేవుడు ఒక్కడే అని, హిందూ ముస్లింలు సోదరభావంతో మెలగాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం వెలిశాల మసీదు మత పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మా మసీదుకు రండి అనే కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం మత పెద్దలు ఏర్పాటు చేసిన హిందువుల కోసం భగవద్గీత, ముస్లింల కోసం కురాన్, క్రైస్తవుల కోసం బైబిల్ ద్వారా కొన్ని సూక్తులను వారు ప్రదర్శించగా అట్టి ఎగ్జిబిషన్ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందువులు హిందూ దేవాలయాలకు వెళ్లి దేవుణ్ణి కొలుస్తారని, ముస్లింలు మసీదులకు వెళ్లి అల్లా కు నమాజ్ చేస్తారని, క్రైస్తవులు చర్చికి వెళ్లి బైబిల్ పఠనం చేస్తారని, భారతదేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు తమకు నచ్చిన దేవుణ్ణి ఆరాధించవచ్చని, భారతదేశం సర్వ మతాల సమ్మేళనం అని,



భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఏ ప్రాంతంలోనైనా ముస్లిం జనాభా తక్కువ ఉంటే వారిని తక్కువ చేసి మాట్లాడడం గాని, భారతదేశానికి ద్రోహులుగా చూడడం గాని చేయరాదని, భారతదేశంలో అందరూ సమానమే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, టేకుమట్ల



మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, దొంతుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆడేపు సంపత్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దా సా రపు సదానందం , కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రుల కిరణ్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లింగంపల్లి కిరణ్ రావు, నల్లబెల్లి విజేందర్, కనుమరుగుల సంపత్, ఎంపీటీసీల పోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొయ్యాల చిరంజీవి , బండ రఘోత్తం రెడ్డి, తోడేటి కుమార్,యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు నూనెటి రమేష్, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విషయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్న రేంజర్ల రాజేష్

### కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలి

### ఎస్సీ వర్గీకరణ అమలు కోసం లక్ష డప్పుల మోత మోగాలి

### మాదిగ జాతీలో పుట్టిన మహాత్ముడు మందకృష్ణ మాదిగ

### మాజీ జిల్లా స్టాండింగ్ ఛైర్మెన్ మారపాక రవి మాదిగ



స్టేషన్ ఘనపూర్, జనవరి 19,మేజర్ న్యూస్(సూర్య):ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం జరిగేపోరాటంలో పార్టీల కతీతంగా ప్రతి మాదిగ దండోరా మోత మోగించాలని మాజీ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాకరవి మాదిగ ,అంబేద్కర్ సంఘాల రాష్ట్ర కోఆర్డినేటర్ ఇల్లందుల సుదర్శన్ మాదిగ పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ ఫిబ్రవరి 7 నతలపెట్టిన లక్ష డప్పులు,వెయ్యి గొంతుకలు కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు డప్పు చప్పుళ్ళతో ర్యాలీ నిర్వహించారు.అనంతరం మారపాక రవి మాదిగ ,ఇల్లందుల సుదర్శన్ మాదిగలు విలేకర్లతో మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటు అలుపెరుగని సామాజిక ఉద్యమాన్ని నిర్మించి లక్షల మందిని కదిలించిన మందకృష్ణ మాదిగ మాదిగ జాతిలో పుట్టిన మహాత్ముడని అన్నారు.ఆయన నాయకత్వంలో మాదిగ జాతి తన ఆకాంక్షను సాధించిందని అన్నారు. వర్తమాన భారతదేశ సామాజిక ఉద్యమాల చరిత్రలో 30 ఏళ్ల ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని అన్నారు.భారత అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణను సాధిస్తే, ఆ సాధించిన ఆకాంక్షను అమలు చేయకుండా కొంతమంది స్వార్థపరులైన మాలలు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు.రేంజర్ల రాజేష్ విషయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నాడని 59 ఉపకులాల్లో 58 కులాలు ఏబీసీడీ వర్గీకరణను ఒప్పుకుంటే కేవలం ఒక్క మాల కులం మాత్రమే ఒప్పుకోక పోవడం బాధాకరమన్నారు.ఎస్సీ వర్గీకరణ చేస్తే రాజేష్ కు నష్టమేమిటని అన్నారు. శాంతి యుతంగా జరుగుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నీరుగార్చలని చూస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.మేము మాదిగలమని చెప్పుకొనే ధైర్యం మాకుంది మాల అని చెప్పుకునే సత్తా మీకుందా అని ప్రశ్నించారు.సామాజిక న్యాయానికి అడ్డం పడుతున్న వారికి బుద్ధొచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ తలపెట్టిన ఫిబ్రవరి 7న వేల గొంతులు లక్ష డప్పుల దండోరా సంస్కృతిక మహా ప్రదర్శన చేపడుతున్నామని పేర్కొన్నారు.ఆ ప్రదర్శన విజయవంతం చేయడం కోసం ప్రతి గ్రామం నుండి ప్రతి మాదిగ డప్పులతో అధిక సంఖ్యలో హైదరాబాద్ కు తరలిరావాలి పిలుపునిచ్చారు. వర్గీకరణ చేస్తే విజయోత్సవంగా డప్పు మోగిస్తామని వర్గీకరణ విషయంలో స్వార్థపరుల కుట్రకు తలొగ్గితే ప్రభుత్వానికి చావు డప్పు మోగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్,మాజీ ఎంపీటీసీ సింగపురం దయాకర్,కనకం స్వరూప గణేష్, దళిత రాష్ట్ర నాయకులు కలకోల యాదగిరి,సింగపురం జగన్,మాజీ జడ్పీటిసి గుర్రం యాదగిరి,ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు గుర్రం నవీన్ మాదిగ,ఎమ్మె ఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆరూరి శ్రీనివాస్ మాదిగ, నలిమేల నాగరాజు మాదిగ , బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ గాదే పృధ్వి,గోవింద్ అశోక్,చింత శ్రీనివాస్, గుండె మల్లేష్,ఆకారపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## పెసా గ్రామ సభల ద్వారా

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక చేయాలి



### ఆదివాసి సేన మండల అధ్యక్షులు ఆదినారాయణ

మంగపేట, జనవరి 19, సూర్య(మేజర్ న్యూస్): పెసా గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఇల్ల ఎంపిక చేయాలని ఆదివాసి సేన మండల అధ్యక్షులు పోలే బోయిన ఆదినారాయణ అన్నారు. ఈ విషయంపై స్థానిక తహశీల్దార్ రవీందర్ కి మరియు మండల అభివృద్ధి అధికారి భద్రు నాయక్ కి ఆదివాసి సేన మండల ప్రధాన కార్యదర్శి కల్తీ రామకృష్ణతో కలిసి వినతిపత్రం అందజేసినట్టు ఆదినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో 1996 పెసా చట్టానికి లోబడి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవైనా పెసా గ్రామసభల ద్వారా అర్హులైన ఆదివాసి గిరిజనులకు ఇవ్వాలి అన్నారు. షెడ్యూల్ ప్రాంతం లో ఎల్ టి ఆర్ 1/59, 1/70, 1359 పస్లీ చట్టాలకు అనుగుణంగా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కూడా గృహలక్ష్మి పథకం విషయంలో డబ్ల్యూ పి 29444 ఆఫ్ 2023 ద్వారా తేదీ 19-10-2023 ను షెడ్యూల్ ప్రాంతంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవైనా ఆదివాసి గిరిజనులకే వర్తిస్తాయని, పెసా గ్రామ సభల ద్వారా అర్హులైన ఆదివాసులను ఎంపిక చేయాలని తీర్పు ఇచ్చినారని అన్నారు. ఈ చట్టానికి లో బడి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక చేయాలని కోరారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన

## మాజీ జడ్పీటిసి పులి తిరుపతిరెడ్డి



టేకుమట్ల జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఈసీ మెంబర్ సంగి రవి నాన్న సంగి ఏసు రత్నం ఇటీవల అనారోగ్యంతో మరణించగా, దు బ్యాల గ్రామానికి చెందిన బిళ్ళ కంటి రాజేశ్వరరావు తల్లి రమణమ్మ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న టేకుమట్ల మాది జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి మృతుల కుటుంబ సభ్యులను కలిసి మృతుల మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మనోధైర్యం కల్పించి, పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఉమ్మడి చిట్యాల మండల మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, దుబ్యాల మాజీ ఎంపీటీసీ లు పోలు దాసరి రాజేశం, బిక్కినేని అనిత సంపత్ రావు, నాయకులు బిల్ల కంటి జగపతిరావు, రామచంద్ర రావు, సంఘీ కుమార్, యూత్ నాయకులు ప్రవీణ్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుపై అడిషనల్ కలెక్టర్ తో సమావేశం



పర్వతగిరి (జనవరి 19 )సూర్య న్యూస్ : పర్వతగిరి మండల కేంద్రంలో ఎంపీడీవో సమావేశ మందిరంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు నూతన రేషన్ కార్డు పథకాల సర్వే తీరుపై అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఏడుగురు ఆఫీసర్స్ టీం లీడర్స్ తో సమీక్ష సమావేశం లో మాట్లాడారు. నిష్పక్షపాతంగా పథకాలను అమలు చేయాలని సూచించారు ఈ సమావేశంలో డిపిఓ కల్పన తాసిల్దార్ వెంకటస్వామి ఎంపీడీవో శంకర్ నాయక్ ఏవో ప్రశాంత్ ఎంపీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు2

## కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

### కల్లు గీత కార్మికుల హామీలను అమలు చేయాలి



జఫర్ గడ్, జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ నేడు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను కల్లుగీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య అన్నారు. ఆదివారం మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో కోరుకుప్పుల రాజు గౌడ్ ఆధ్వర్యంలో గీతా కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కల్లు గీత వృత్తి పై 5 లక్షల కుటుంబాలు, ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు వీరి సంక్షేమం కోసం బడ్జెట్లో ఐదు వేల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కల్లు గీత వృత్తిలో విపరీతమైన ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ బ్రతుకుతెరువు కోసం ధైర్యం చేసి వృత్తిని కొనసాగిస్తున్నాము. గత టిఆర్ఎస్ ప్రభుత్వం కంటే మెరుగైన విధానాలు కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందేమో అని సంక్షేమ పథకాల ద్వారా సహకరిస్తుందేమో అని ఆశగా ఎదురు చూశాం. ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన వాటిని అమలు చేస్తారని అనుకున్నాం. 2024 అక్టోబర్ 18న రాష్ట్రస్థాయి సదస్సు హైదరాబాదులో జరిపి కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ 22 డిమాండ్స్ ను రూపొందించి ప్రభుత్వానికి అందజేశామని తెలిపారు. ఇప్పటికైనా కల్లుగీత కార్మికులకు ఇచ్చిన ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీ కేఎస్ జిల్లా కమిటీ సభ్యులు నాయిని యాదగిరి, మండల అధ్యక్షులు గడ్డం రాజు, పుగల్ కల్లుగీతా కార్మిక సంఘం ఉపసర్పంచ్ పులి ధనంజయ, మూల సారయ్య, బొల్లపల్లి రాజు, వడ్లకొండ మధుకర్, పూజారి యాకయ్య, మూల సారయ్య, గడ్డం రమేష్, వైరు రాజు, డోరి నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అందుబాటు లో ఉంటూ

# క్షేత్ర స్థాయిలో పని చేయాలి

### చెంచుపల్లి లోఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

### నోడల్ అధికారి చిన్నయ్య గైర్హాజరు పై ఎమ్మెల్యే ఆగ్రహం



చిట్యాల, జనవరి19 మేజర్ న్యూస్: ప్రభుత్వం ఈ నెల 26 నుంచి నాలుగు కొత్త పథకాలు అమలు చేయనున్న నేపథ్యంలో అర్హుల జాబితాను క్షేత్రస్థా యిలో అధికారులు పరిశీలన చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని లక్ష్మీపూర్ తండ, శివారులోని చెంచు పల్లిలో లబ్ధిదారుల ఎంపిక ను ఎమ్మెల్యే ఆకస్మికంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం తీసుకు వస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాలలో క్షేత్ర స్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి, గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని



చేయాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబోతున్న నాలుగు పథకాలల్లో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, క్షేత్ర నూస్థాయిలో గ్రామాలల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను సమన్వయం చేసు కొని వివరాలను సేకరిం చాల ని అధికారులకు ఎమ్మెల్యే సూ చించారు. ఎమ్మెల్యే చెంచుపల్లి లో ఆకస్మిక తనిఖీ చేసిన సమయంలో నోడల్ అధికారి చిన్నయ్య లేక పోకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తే ఊరుకునేది లేదని సదరు అధికారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నల్లబెల్లి హేమ, ఎంపీడీవో జయశ్రీ, ఆర్ఐ భాస్కర్ల రాజు, పంచాయతీ కార్యదర్శులు, సర్వే అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, నాయకులు కామిడి రత్నాకర్ రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునికి కుటుంబానికి స్టూడెంట్స్ ఆర్థిక సాయం



### రూ.1.85లక్షలు అందజేత

ములుగు రూరల్, జనవరి 19 (మేజర్ న్యూస్ సూర్య): విద్యాబుద్ధులు నేర్పిన గురువు అనారోగ్యంతో మృతిచెందడంతో విద్యార్థులు వారి కుటుంబానికి ఆసరగా నిలిచారు. 1999--20001 విద్యా సంవత్సరంలో ములుగులోని కాకతీయ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ గణిత శాస్త్రం బోధించిన లెక్చరర్ నూనె రవీందర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. ఆదివారం వరంగల్ లో జరిగిన రవీందర్ సంస్మరణ సభలో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన 2001 ఇంటర్ విద్యార్థుల బృందం ఆర్థిక సాయం అందజేశారు. రూ.1.85లక్షల మొత్తాన్ని ఉపాధ్యాయుడు రవీందర్ భార్య వాణి, కుమార్తెలు హారిని, హాసినీలకు అందజేశారు. ప్రైవేటు కళాశాలలో విద్యాబోధన చేస్తూ కుటుంబాన్ని పోషించిన గురువు ఆర్థిక స్థోమతను తెలుసుకున్న పూర్వ విద్యార్థులు వారి వంతుగా సహాయం అందించడాన్ని పలువురు అభినందించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యేశబోయిన సాంబయ్య, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, విద్యాసాగర్, పూర్వ విద్యార్థులు యాసం రాజ్ కుమార్, వంగల వేణు. మహ్మద్ చాంద్ పాష, రఫిక్, సంతోష్, ప్రభాకర్, రజిని, తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ బీఆర్ఎస్ నాయకులారా

**అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టలేరు**

**ప్రభుత్వ భూములను పరిరక్షిస్తూ, పేదలకు అండగా నిలుస్తుంది కాంగ్రెస్ పార్టీ**

**పి సి సి మెంబర్ పెండెం రామానంద్**



నర్సంపేట, జనవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తూరు వారు ఎవరైన వదలము వారి నుండి భూమిని కాపాడి కళాశాలకు అందిస్తాము అన్నారు పీసీసీ మెంబర్ పెండెం రామానంద్. ఆదివారం రోజున చదును చేసిన భూమిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచన మేరకు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు ముఖ్య నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పెండెం రామానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని అరాచకం లేదు. ముఖ్యంగా నర్సంపేట నియోజకవర్గం మరియు పట్టణంలో భూ దందాలు రియల్ ఎస్టేట్ పేరుతో ప్రభుత్వ మరియు ప్రైవేటు వ్యక్తుల భూములను ఆక్రమించుకున్న చరిత్ర బీఆర్ఎస్ నాయకులది అని అన్నారు.పట్టణంలోని పాకాల రోడ్డు మరియు మల్లంపల్లి రోడ్డు అదే విధంగా నెక్కొండ రోడ్డుకు గల అసైన్డ్ భూములను ఆక్రమించుకున్న బీఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్ గత పది సంవత్సరాల క్రితం మీ ఆర్థిక పరిస్థితులు ఏమిటి ప్రస్తుతం మీ ఆర్థిక పరిస్థితులు ఏమిటి అనేది నర్సంపేట ప్రజలు గమనిస్తున్నారు. అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు అని అన్నారు. నర్సంపేట రాజకీయ చరిత్రను పరిశీలిస్తే పెద్దలు కీర్తిశేషులు పెండెం కట్టయ్య కాంగ్రెస్ పార్టీకి 60 సంవత్సరాలు పేద ప్రజల అభివృద్ధి తన ఊపిరిగా రాజకీయం చేసిన చరిత్ర మా కుటుంబానిది అని అన్నారు. సొంత ఆస్తులను అమ్ముకొని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న చరిత్ర మా తాత పెండెం కట్టయ్యది. స్థాయికి మించి విమర్శలు చేస్తే భవిష్యత్తులో మీకు తగిన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. నర్సంపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములను కాపాడుతూ పేద ప్రజలకు అండగా ఉంటుంది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే కాంగ్రెస్ పార్టీ నాయకుల లక్ష్యంమని అదే గత ప్రభుత్వ బీఆర్ఎస్ నాయకులు పేద ప్రజల భూములను ప్రభుత్వ భూములను ఆక్రమించి కోట్ల రూపాయలు గడించిన టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదు అని అన్నారు.నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన భూమిని ఎట్టి పరిస్థితులలో అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములుకల వినోద-సాంబయ్య, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబీ వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళీ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవికుమార్, చిప్ప నాగ, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, బీరం భరత్ రెడ్డి, 8వ వార్డు అధ్యక్షులు గీరగాని రమేష్, 9వ వార్డు అధ్యక్షులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, 20వ వార్డు అధ్యక్షులు రామగోని శ్రీనివాస్, బీరం భాస్కర్ రెడ్డి, మంచినీళ్ల నాగరాజు, ఇస్లావత్ వీరన్న, ఎదరబోయిన రాజేందర్, మచ్చకంటి మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలు వర్గీకరణకై అంతిమ పోరాటానికి సిద్ధం కావాలి



**- లక్ష డబ్బులు వెయ్యి గొంతులతో హైదరాబాద్ మారుమోగాలి**

**- దంతాలపల్లి రౌండ్ టేబుల్ సమావేశంలో గర్జించిన నాయకులు**

**- మాజీ జెడ్పీటిసి ధర్మాపు వేణు, ఎమ్మార్పీఎస్ నాయకులు లింగయ్య**

**- తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం నాయకులు పంతం విజయేందర్**







దంతాలపల్లి జనవరి19 (సూర్య మేజర్ న్యూస్ ) జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో దంతాలపల్లి ఎంఆర్పిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో హైదరాబాదులో నిర్వహించే ఫిబ్రవరి 7 వెయ్యి డబ్బులు లక్ష గొంతులు కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు ముఖ్యులు ఎంఆర్పి సీనియర్ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ జాతి సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి ధర్మారపు వేణు మాట్లాడుతూ మాదిగల ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని లేకుంటే లక్ష డబ్బులు వెయ్యి గొంతుల ప్రోగ్రాంతో మాదిగల సత్తాను చాటుతామని వివిధ పార్టీలో ఉన్న మాదిగలంతా ఐక్యం కావాలని అన్నారు ఏబిసిడి వర్గీకరణ ఇప్పుడు రాకుంటే మరెప్పుడు రాదని అన్నారు మొదటి సంతకం కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి పెడతానన్న మాటను నెరవేర్చాలని అన్నారు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎస్ లింగయ్యమాదిగలు ఐక్యంగా ఉద్యమించి గ్రామ గ్రామంలో మన పిల్లల భవిష్యత్తు కోసం అత్యధికంగా తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల మాదిగ జాతి ముద్దుబిడ్డలు నాయకులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారం వెంకన్న మండల,జిల్లా నాయకులు మిడతా పల్లి వెంకన్న మద్దిరాల వీరస్వామి ధర్మారం వెంకన్న, ఎం జగన్ అధ్యక్షత వహించగా మాది జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు పంత విజయేందర్, మండల అధికార ప్రతినిధి,సోమారపు వెంకటేశ్వర్లు, సురేందర్,కొత్తపల్లి మధు నాయకులు గుమ్మడవెల్లి పరిషయ్య, సోమారపు చంద్రశేఖర,నాగేశ్వర్, వెంకన్న రవి వెంకటేశ్వర్లు సురేష్ పరశురాములు తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



కేసముద్రం,జనవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హైస్కూల్ కుచెందిన 2014-15 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ మధురస్మృతులను నెమరు వేసుకొని తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ చాంద్ పాషా, చారి,మల్లయ్య,వీరేందర్, మల్లేశం,నరేష్,వెంకటేశ్వర్లు విద్యార్థులు రాకేష్,కళ్యాణ్,ప్రశాంత్ సాయి, ప్రియాంక , మనీషా,స్రవంతి,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# రంగాపూర్ గ్రామ జెడ్‌పిహెచ్ఎస్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం




### ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మొగుళ్ల పల్లి జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య )ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల తర్వాతఆత్మీయసమ్మేళనంలో కలుసుకున్నారు.ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర మధుర స్మృతులను నెమరేసుకున్నారు. సరిగ్గా 25 ఏండ్ల తర్వాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. మండలలోని రంగాపురం గ్రామ జేడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు . ఆరు నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఒక్క చోట కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదివిన బడి, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈ రోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని విద్యార్థులు గురువులను కొనియాడారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, రవీందర్, తిరుపతి రెడ్డి, గణపతి రెడ్డి , వెంకట రాజం, రాజిరెడ్డి, సత్యనారాయణ, సాంబయ్య, రంగారావు లు పాల్గొని తమ అమూల్యమైన సందేశాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ముగింపు లో భాగంగా చిన్న నాటి మిత్రులందరు ఆడి పాడి సందడి చేశారు..

# మానవత్వానికి మరో పేరు.... రంగాపూర్....!



### అనాధ మహిళలకు అండగా నిలిచిన గ్రామస్తులు....

### దాతల సహాయంతో దహన సంస్కారాలు .....

మొగుళ్ళపల్లి జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య ) మానవత్వానికి మరో పేరుగా మారింది రంగాపూర్ గ్రామం. మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన బూరవీర లక్ష్మి అనాధ అయిన వృద్ధురాలు చనిపోయింది. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన తూముల సురేష్ అనే యువకుడు చలించిపోయి అనాధ మహిళలకు అండగా నిలవాలని అనే ఉద్దేశంతో గ్రామ ప్రజలు సహకరించాలని కోరుతూ వాట్స్ అప్ ద్వారా షేర్ చేయగా, అది చూసి చలించిపోయిన ఆ గ్రామ ప్రజలు తమ తోచిన విధంగా సహాయ సహకారాలు అందించడం హర్షనీయం. ఏదైనా సాధించాలంటే అడుగు ముందుకు వేయాలనే ఆలోచనతో తూముల సురేష్ సంకల్పంతో దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయ సహకారాలు అందించి తమ దాతృత్వం చాటుకున్నారు. ఏది ఏమైనా అనాధ మహిళకు అండగా నిలిచి ఉన్న ఊరు కన్న తల్లితో సమానం అనే నానుడిని సార్ధకం చేశారు రంగా పూర్ గ్రామ ప్రజలు. ఇందుకు కృషి చేసిన తూముల సురేష్ తో పాటు, ఆర్థిక సాయం అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

### చలో హనుమకొండ. వరంగల్ దప్పుల ప్రదర్శన సభను విజయవంతం చేయాలి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ



పరకాల రూరల్ జనవరి 19 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సోమవారం హనుమకొండ వరంగల్ జిల్లాలకు వచ్చేస్తున్న శుభ సందర్భంగా డప్పు ల ప్రదర్శన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ . డప్పు కళాకారుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు కోకిల రవి మాదిగ అన్నారు. ఆదివారం పరకాల మండలం పోచారం మరియు లక్ష్మీపురం గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నాయకులతో కార్యకర్తలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం పోచారం ఎంఆర్పీఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన ఎమ్మార్పీఎస్ పోచారం గ్రామ కమిటీ అధ్యక్షునిగా కొలపాక కృష్ణ మాదిగ. ఉపాధ్యక్షులుగా కోయడ చిరంజీవి మాదిగ. కొయ్యడ విజయేందర్ మాదిగ. ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ అశోక్ మాదిగ. కార్యదర్శిలుగా కొయ్యడ రఘుపతి. ఇనుముల రమేష్ మాదిగ. ప్రచార కార్యదర్శులుగా జన్ను శంకర్ మాదిగ. ఇనుముల రాము మాదిగలు. కోశాధికారిగా కొయ్యడ నాగరాజు మాదిగ. గౌరవ సలహాదారులు ఇనుముల జంపయ్య మాదిగ. కొయ్యడ సదయ్య మాదిగ. కొయ్యడ ఎర్ర మొగిలి మాదిగ. జన్ను రవి మాదిగ. రాజు మాదిగ. కార్యవర్గ సభ్యులుగా కొలపాక సునీల్ మాదిగ. కొయ్యడ కార్తీక మాదిగ .కొలపాక సంపత్ మాదిగ .కోళ్లపాక సదయ్య మాదిగ. కొయ్యడం మొగిలి .చందు సునీల్ మాదిగ.లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ సోమవారం హనుమకొండ వరంగల్ జిల్లాలో జరిగే డప్పు ప్రదర్శన సభను విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల మాదిగ డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు రంజిత్ మాదిగ. లక్ష్మీపురం మాదిగ కుల పెద్దలు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు డప్పు కళాకారులు మంగళంపల్లి రాజయ్య, మాదిగ మంగళంపల్లి సుధాకర్ మాదిగ, ఇంజపెల్లి ఓదెలు మాదిగ,మంగళంపల్లి తిరుపతిమాదిగ చిలువేరు తిరుపతి మాదిగ, మంగళపల్లి రమేష్ మాదిగ చిలువేరు సుధాకర్ మాదిగ, మంగళంపల్లి శంకర్ మాదిగ, ఇంజపెల్లి రాజయ్య మాదిగ, మంగళంపల్లి రాజు మాదిగ, మంగళంపల్లి రాజయ్య మాదిగ, మంగళంపల్లి సాయికుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

### మొగుళ్లపల్లి టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక అధ్యక్షుడిగా బొల్లపల్లి రాజ్ కుమార్



మొగుళ్ళపల్లి జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య )మొగుళ్ళపల్లి మండల టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కమిటీ మండల అధ్యక్షుడిగా పోతుగల్లు గ్రామానికి చెందిన బో ల్లపల్లి రాజకుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లే దేవుళ్ళని, వారితో మర్యాదగా నడుచుకోవాలన్నారు. రేట్ల విషయంలో అందరూ సమానంగా తీసుకోవాలని, కస్టమర్లను ఇబ్బంది పెట్టొద్దు అన్నారు. నమ్మకంతో వచ్చిన ప్రతి కస్టమర్కు మంచి సర్వీస్ అందించాలన్నారు. బైక్ రిపేర్లకు సంబంధించిన పనితనానికి న్యాయబద్ధంగా డబ్బులు తీసుకోవాలని సభ్యులను కోరారు. ఉపాధ్యక్షుడిగా ఆడెపు చిరంజీవి, కోశాధికారిగా మెరుగు సంతోష్, సభ్యులుగా మోకిడి రవి, కుమ్మరి కుంట్ల నరేష్, కుమ్మరి కుంట్ల హరీష్, పప్పు సురేష్, గుర్రపు రవి, మారపల్లి వినీత్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి శ్రేష్ఠ కు సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆశీర్వాదాలు



కేసముద్రం,జనవరి 19, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం, ఇంటికన్నె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ (కారోబార్) గంధసిరి వెంకటేశ్వర్లు కోడలు కుమారుడు కావ్య శ్రీ,రేణు గౌడ్ ల కుమార్తె గంధసిరి శ్రేష్ఠ నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.చిన్నారి శ్రేష్ట కు,వారి తల్లిదండ్రు లకు సమ్మయ్య గౌడ్ నూతన వస్త్రాలు బహుకరించి ఆ దేవుడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు చల్లంగా ఉండాలని ఆశీర్వదించా రు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కీర్తి సుధాకర్,ఊట్కూరి రవిశంకర్ గౌడ్,పబ్బతి ప్రశాంత్ గౌడ్,మండల నాయకులు గణపారపు రమేష్,పెదగోని వెంకన్న గంధసిరి మల్లేష్, దొమ్మటి రాజు,కారు పోతుల యాకన్న, సురేష్,రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఫోటోగ్రాఫర్ మృతి
## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు నవ్యశ్రీ



వరంగల్ ప్రతినిధి జనవరి19 మేజర్ న్యూస్ (సూర్య) నగరంలోని శివనగర్ ప్రాంతానికి చెందిన ఫోటోగ్రాఫర్ అంకం సత్యం (55) మృతిచెందారు.గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఫోటోగ్రాఫర్ సత్యం ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు.నగరంలోని పలువురు ఫోటోగ్రాఫర్లు, పద్మశాలి సంఘం డివిజన్ అధ్యక్షుడు కోడం ప్రతాప్, బీసీ సంఘం నాయకులు నగేష్ శివనగర్ లోని మృతుడి స్వగృహానికి చేరుకొని ఆయన పార్థీవ దేహం పై పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.నగర వాసులకు మృతుడు సత్యం సుపరిచితుడు.అందరితో కలిసి మెలిసి ఉంటూ అన్ని కార్యక్రమాల కు తన ఫోటోగ్రఫీ నైపుణ్యం తో ఆకట్టుకునే వాడు అందరితో కలిసిమెలిసి ఉండేవాడని ఆయన జ్ఞాపకాలను శ్రేయోభిలాషులు నెమరు వేసుకున్నారు.మృతుడికి భార్య ఒక కూతురు ఉన్నారు. మృతుడు సత్యం కూతురు నవ్యశ్రీ తండ్రికి తలకొరివి పెట్టడంతో అంత్యక్రియలకు హాజరైన ప్రతి ఒక్కరి హృదయాలను కలిసి వేసింది.

## తొర్రూర్ సిఐ గా బాధ్యతలు స్వీకరించిన టి.గణేష్



మహబూబాబాద్ (తొర్రుర్ )జనవరి 19,మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా తౌటం గణేష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న సి ఐ జగదీష్ అవినీతి ఆరోపణలతో సస్పెండ్ అయ్యారు. 2009 బ్యాచ్లో ఎస్సైగా ఎన్నికై ఇంటెలిజెన్స్ సీఐగా మట్టవాడ,ఆత్మకూర్, సీసీఆర్ ఎస్ వరంగల్, విజిలెన్స్ ఎలక్ట్రిసిటీలో పనిచేసారు. ఈ సందర్భంగా సి ఐ కార్యాలయం లో బాధ్యతలు చేపట్టారు.

# 160 కిలోల బెల్లం..స్కూటీ సీజ్
# ఒకరిపై కేసు నమోదు... ఇద్దరి అరెస్టు





**గూడూరు ఎక్సైజ్ సీఐ బిక్షపతి..**

**కేసముద్రం,జనవరి 19, మేజర్ న్యూస్ (సూర్య):**

గుడుంబా ను నిర్మూలించేందుకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఆదివారం గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలంలోని బ్రహ్మంగారి గుడి తండా శివారులో రూట్ వాచ్ నిర్వహించి ఒక స్కూటీ,5 లీటర్ల నాటు సారాయి,160 కిలోల బెల్లం,20 కిలోల పట్టిక లను సీజ్ చేసినట్లు గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి తెలిపారు.ఈ దాడులలో ఒకరిపై కేసు నమోదు చేసి,ఇద్దరిని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. దీంతోపాటు గూడూరు మండలం గోవిందపురంలో నాటు సారాయి తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి 5 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని,200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా సీఐ బిక్షపతి మాట్లాడుతూ నాటు సారాయి కేంద్రాలపై, నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారాయి తయారు చేసిన, అమ్మిన, కొనిన, రవాణ చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారాయి తయారీకి వాడే చక్కర, ఈస్టులను సైతం అక్రమంగా రవాణా చేసినా,నిలువ చేసినా చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ దాడులలో గూడూరు ఎస్ ఐ రాజేశ్వరి,సిబ్బంది పాల్గొన్నారు.

## రామ్మూర్తి పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి



**పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**

**చేసిన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ**

కేసముద్రం, జనవరి 19, మేజర్ న్యూస్ (సూర్య):ఈ నెల 18న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగపై మాల మహా నాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి చేసిన వ్యాఖ్యలు నిరసిస్తూ, ఆయనపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ కేసముద్రం మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం కేసముద్రం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం అలు పెరుగని పోరాటం చేస్తున్నారని,ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ,అగ్ర కులాలన్నీ ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు ఇస్తున్న తరుణంలో ఎస్సీ కమిషన్లు సైతం ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు ఇస్తున్న తరుణంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కొట్టి చంపుతామని బెదిరిస్తున్నాడనీ, వర్గీకరణ కోరేవారిని బహిష్కరించాలంటూ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, రామ్మూర్తి పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మేడిపెల్లి భాస్కర్ కు చిందు యక్షగాన కళారత్న అవార్డు



**స్వర్ణ కంకణం తో సత్కారం**

కేసముద్రం, జనవరి 19, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన ప్రముఖ చిందు యక్షగాన కళాకారుడు మేడిపెల్లి భాస్కర్ ను కరీంనగర్ లో జరిగిన కార్యక్రమంలో కళా రత్న స్వర్ణ కంకణ జాతీయ స్థాయి సంక్రాంతి పురస్కారం అందు కున్నారు.1990లో కళా రంగంలోకి ప్రవేశించిన భాస్కర్ గత 35 సంవత్సరాలుగా తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ లో ప్రభుత్వ, ప్రైవేటు వేదికలపై ఎన్నో ప్రదర్శనలు చేసి పలువురి ప్రశంసలు పొందారు. ఢిల్లీ, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తమిళ నాడు,ఒరిస్సా వివిధ రాష్ట్రాలలో జాతీయ స్థాయిలో అనేక ప్రదర్శనలు చేసి దూరదర్శన్ టెలివిజన్ వెండితెరపై వర్షం,ఆది విష్ణు, సమ్మక్క సారక్క తదితర చిత్రాలలో ప్రదర్శించి అనేక అవార్డులు భాస్కర్ సొంతమయ్యాయి. ఉత్తమ కళాకారుడిగా రాణిస్తున్నారు. భాస్కర్ ను ఈనెల 19న జరిగే ఆర్యాని కళా సంస్థ నిర్వహించే జాతీయ పురస్కారానికి యోగేంద్ర వేద పండితుల ప్రముఖుల చేతుల మీదుగా ఫిలిమ్ భవన్ లో ఈ అవార్డు అందుకోవడం జరుగిందని ఈసందర్భంగా భాస్కర్ తెలిపారు. కళా రత్న స్వర్ణ కంకణ జాతీయస్థాయి సంక్రాంతి పురస్కారమ్ అందుకున్న భాస్కర్ ను గ్రామస్తులు, ప్రముఖులు అభినందిచారు.

## గంగారం మెగా వైద్య శిబిరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సేవలు




కొత్తగూడ జనవరి 19 ( మేజర్ న్యూస్( సూర్య): మండలంలోని గంగారం బాలికల ఆశ్రమ పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ వెంకన్న ఆదేశానుసారం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కీర్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు మెగా వైద్య శిబిరానికి వచ్చిన పేషెంట్లకు వృద్ధులకు సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ నారాయణ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శ్రీ నిధులను విడుదల చేయాలి

### తెలంగాణ నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్



హనుమకొండ ప్రతినిధి జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేరుకుపోయిన ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ ఐఎంఎ హాల్ లో విలేకరుల సమావేశాన్ని వైద్యులు నిర్వహించారు. ప్రభుత్వం నుండి క్లెయిమ్‌లు రానందున అన్ని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు తేదీ 10.1.2025 నుండి ఆరోగ్యశ్రీ రోగులకు చికిత్సను నిలిపివేసాయి అని తెలిపారు. సేవలను నిలిపివేయడానికి కారణాలు తెలుపుతూ ఆసుపత్రులు వారి కన్సల్టేషన్ మొత్తాలను, జీతాలను చెల్లించలేనందున కన్సల్టెంట్‌లు పని చేయడానికి ఇష్టపడరు అని, గత ఆరు నెలలుగా ఆసుపత్రులు తమ మొత్తాన్ని చెల్లించలేక పోయినందున సరఫరాదారులు తమ సరఫరాలను నిలిపివేశారు అని, ఈ ప్రాతినిధ్యంలో మా ప్రతిపాదనలను ఆరోగ్య మంత్రికి, ఆరోగ్యశ్రీ సీఈవోకు కూడా ఫిర్యాదు చేశాం అని వైద్యులు తెలిపారు. వారి నాలుగు ప్రధానమైన డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేశామని వైద్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాకేష్, డాక్టర్ విజయచందర్ రెడ్డి, డాక్టర్ నాగార్జున రెడ్డి, డాక్టర్ రమేష్, డాక్టర్ సుదీర్ కుమార్,డాక్టర్ సమర్థ రెడ్డి, డాక్టర్ మహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



### రాష్ట్ర ప్రచార కార్యదర్శి వరంగల్ జిల్లా ఇన్చార్జి వేములకొండ సంపత్

వరంగల్ ప్రతినిధి జనవరి19 మేజర్ న్యూస్ (సూర్య)భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులకు కార్మిక శాఖలో జరుగుతున్న అలసత్వం,అన్యాయంపై చేపడుతున్న మహా ధర్నా పోస్టర్ను ఆదివారం వేములకొండ సంపత్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న ఆధ్వర్యంలో ఫిబ్రవరి మూడవ తారీఖున అంజయ్య భవన్ లేబర్ ఆఫీస్ వద్ద మహా ధర్నాను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అ మహా ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్ను బి ఎన్ ఆర్ కే ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్ జిల్లా ఇన్చార్జి వేములకొండ సంపత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక శాఖకు సంబంధించిన ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ ఉన్న ప్రైవేటు కంపెనీలకు అప్పుజెప్పాలనే ఉద్దేశాన్ని రద్దు చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మిక శాఖ వెల్ఫేర్ బోర్డును,చైర్మన్ నియమించాలని అన్నారు. కార్మిక శాఖలో విచ్చలవిడిగా తయారైన కార్డులను వెల్ఫేర్ బోర్డు ద్వారా కమిటీ ఏర్పాటు చేసి రద్దు చేయాలి. నిర్మాణ రంగాల కార్మికులకు చెందవలసిన ఇన్సూరెన్సు అలసత్వం లేకుండా వెంటనే క్లియర్ చేసి అందజేయాలని కార్మిక శాఖ అధికారులను ప్రభుత్వాన్ని కోరారు. లేబర్ కార్డు కలిగిన వృద్ధాప్య కార్మికులకు పెన్షన్ సౌకర్యం అలాగే సంక్షేమ పథకాలను అందజేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జేరిపోతుల బిక్షపతి,మండల ప్రధాన కార్యదర్శి కిమ్మే సారపు శీను,మండల ఉపాధ్యక్షుడు సారాజి శ్రీను,నారాయణగిరి గ్రామం ప్రధాన కార్యదర్శి పుట్ట రమేష్ ,కోశాధికారి గొడుగు రమేష్, ఉపాధ్యక్షుడు ఎం.డి భాష ప్రచార కార్యదర్శి గొడుగు ప్రశాంత్ సంఘం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతకు మారుపేరు మున్నూరు కాపులు

### రాష్ట్ర కార్యదర్శి చందా గోపి

### జనాభా ప్రతిపాదికన ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

### జిల్లా ముఖ్య సలహాదారులు, న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్

### బి.సి లకు 42 రిజర్వేషన్లు అమలు చేయాలి

### జిల్లా అధ్యక్షుడు నీలం శ్రీనివాస్.



కేసముద్రం,జనవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): ఐక్యతకు మారుపేరు మున్నూరు కాపులు అని ఆ సంఘం కేసముద్రం అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి చందా గోపి అన్నారు. కేసముద్రం మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం 22వ, వార్షిక సమావేశం చందా గోపి అధ్యక్షతన ఆదివారం అమీనాపురం గ్రామంలోని ఎంకే కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ.. 2002 లో 110 మంది సభ్యులతో ప్రారంభమైన మున్నూరు కాపు సంక్షేమ సంఘం నేడు 232 మంది సభ్యులకు చేరిందని, సభ్యులందరూ ఐకమత్యంగా ఉండి మండల కేంద్రంలో అతిపెద్ద కన్వెన్షన్ హాల్ నిర్మాణం చేసి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందామని అన్నారు. కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు, గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు రవిచంద్ర, వద్దిరాజు కిషన్ సోదరుల సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన మున్నుకాపు సంఘం జిల్లా ముఖ్య సలహాదారులు, ప్రముఖ న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలోనే మున్నూరు కాపులు అత్యధికంగా ఉన్నారని,బి.సి.డి లో 7 శాతం రిజర్వేషన్ల లో ఎక్కువ కులాలను చేర్చడం వలన అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపులు విద్య, ఉద్యోగ పరంగా తీవ్రంగా నష్టపోతున్నారని, మున్నూరు కాపులకు జనాభా ప్రాతిపాదికన ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని,మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి,నిధులు కేటా యించాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం శ్రీనివాస్ మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. ఇటీవల రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బోర్డు సభ్యుడిగా నియామకమైన రావుల మురళి తోపాటు కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి సహకరించిన మేస్త్రీ లు, సహాయ,సహకారాలు అందించిన వారిని,బిజెపి కేసముద్రం మండల నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఉప్పునూతుల రమేష్ ను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వద్దిరాజు దేవేందర్, మండల మున్నూరుకాపు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కముటం స్వామి, కోశాధికారి సింగంశెట్టి ఏకాంతం,మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కముటం శ్రీనివాస్, సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుల సుధాకర్, గౌరవ సలహా దారులు రావుల మురళి, దామరకొండ ప్రవీణ్ కుమార్,గనే యాదగిరి,గుంజపొడుగు కొమ్మన్న,ఉపాధ్యక్షులు పాల శ్రీనివాస్, సుందర్ వెంకన్న, నూకల వెంకటేశ్వర్లు,కమటం పెద్ద స్వామి, సహాయ కార్యదర్శులు మామిడి శోభన్, ముత్యాల శివకుమార్,లక్కాకుల సత్యనారాయణ,కమటం శ్రీధర్, ప్రచార కార్య దర్శులు తోట నాగయ్య, గుంజపొడుగు శ్రీనివాస్, దల్వాయి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కొంతం శ్రీనివాస్ ,రావుల వెంకటేశ్వర్లు,ఆడిటర్ బండి ప్రభాకర్ తో పాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్, జనవరి 19 ,మేజర్ న్యూస్ సూర్య,ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి గ్రామానికి చెందిన అంగడి వైశాలి హైదరాబాద్ లో పాలిటెక్నిక్ రెండవ సంవత్సరం చదువుతుంది. అయితే ఇటీవల వైశాలి తల్లీ మరణించగా చదువుకునేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని విద్యార్థిని వైశాలికి హన్మకొండ కనకదుర్గ కాలనిలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో కడియం ఫౌండేషన్ ద్వారా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పేదరికం చదువుకు అడ్డుకాకూడదని, చదువుతోనే పేదరికన్ని జయించాలని ఎమ్మెల్యే తెలిపారు. క్రమశిక్షణ, నిబద్దతతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మదాసి అరుణ యాదగిరి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ యాద కుమారస్వామి, మాచర్ల సదానందం, రమ, స్వరూప, శారద తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీ కడియం కావ్య



హనుమకొండ ప్రతినిధి జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: హన్మకొండలోని కనకదుర్గ కాలనీలోని ఎంపీ గారి క్యాంపు కార్యాలయంలో దివ్యాంగుల ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమ సంఘం జిల్లా కమిటి రూపొందించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను ఎంపీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బిల్ల మహేందర్, నున్న నరసమ్మ, బోనగిరి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపురెడ్డి వాసుదేవరెడ్డి, డా. లక్కిరెడ్డి సత్యం , కోశాధికారి బొప్పి ఉమారాణి, సభ్యులు పొలసాని వెంకటేశ్వర్లు, చిగురు మామిడి రాజమౌళి, సుధాకర్, తిరుమలేష్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



భీమదేవరపల్లి, జనవరి 19(మేజర్ న్యూస్ సూర్య):కొత్తకొండ వీరభద్ర స్వామి జాతరలో తప్పిపోయిన బాలుడిని పోలీసులు తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. ఆదివారం సెలవు దినం కావడంతో వీరన్న ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. మండలంలోని గట్లనర్సింగాపూర్ కు చెందిన తాళ్లపాక రమేష్ కుమారుడు వర్షిత్ (4) అనే బాలుడు కొత్తకొండ జాతరలో తప్పిపోయాడు. వెంటనే స్పందించిన పోలీసులు బాలుడిని వెతికి పట్టుకున్నారు. ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు ఆదేశాలతో బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా బాలుడు తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది రమేష్, హరిదాస్, నరేష్ ఉన్నారు.

# బల్దియా ఉద్యోగుల క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ గుండు సుధారాణి



వరంగల్ ప్రతినిధి జనవరి19 మేజర్ న్యూస్(సూర్య)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధి రెడ్డిపురం గ్రామ శివారు లోని టివిఎస్ఎస్ గ్రౌండ్ లో బల్దియా ఉద్యోగులు,సిబ్బందికి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ పోటీలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నగర మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు,మేయర్ గుండు సుధారాణి సరదాగా కాసేపు క్రికెట్ ఆట ఆడి ఉద్యోగస్తులను ఉత్సాహ పరిచారు.గ్రౌండ్ లో డిఆర్ఎఫ్,హార్టికల్చర్, టౌన్ ప్లానింగ్ టీమ్స్ లను పరిచయం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తు క్రీడకార్లకు ప్రోత్సాహకాలు అందిస్తూ ఒక్క ఫుట్ బాల్ క్రీడాకారిణిగా మక్కువ చూపుత్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సూపర్డెంట్ ఆనంద్,ఉద్యోగస్తులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంఘాల ఆధ్వర్యంలో కార్మిక కర్షక ఐక్యత దినోత్సవం




వరంగల్ ప్రతినిధి జనవరి19 మేజర్ న్యూస్ (సూర్య)కార్మిక కర్షక ఐక్య దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా రామ సురేందర్ భవన్లో సిఐటియు,ఏఐకెఎస్,ఏఐడబ్ల్యు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.మాలోత్ సాగర్ ,పుచ్చకాయల కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల నర్సింహారెడ్డి పాల్గొని మాట్లాడారు. 1982లో తమిళనాడులో జరిగిన ఐక్య కార్మిక కర్షక ప్రదర్శన పై పోలీసులు జరిపిన కాల్పులలో ఎనిమిది మంది చనిపోవడం జరిగింది. నాటి నుండి జనవరి 19న కార్మిక కర్షక ఐక్య దినోత్సవాన్ని జరపడం జరుగుతుంధని తెలిపారు. కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్న ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు ఐక్యంగా పోరాడి, విధానాలను మార్చడం కోసం ప్రభుత్వాల మీద తీవ్రమైన ఒత్తిడి పెంచవలసిన అవసరం ఉందన్నారు.మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశ సంపదను కార్పొరేట్ చేతుల్లో పెట్టడం కాకుండా కార్మికులకు ఉపాధి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. పెట్టుబడిదారులకు దోచుకునే విధంగా మూడు వ్యవసాయం నల్ల చట్టాలను తేవడం అదేవిధంగా విపరీతమైన ధరలు పెంచుతూ సామాన్య ప్రజానీకం పై బారాలు మోపుతూ,పది సంవత్సరాల కాలంలో సుమారుగా16 లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టరన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పట్టణ పారిశ్రామిక కార్మికులు,గ్రామీణ రైతాంగ వ్యవసాయ కార్మికులు ఈ పోరాటంలోకి సమీకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి,ఈసంపెల్లి బాబు,ముక్కెర రామస్వామి, కొంగర నరసింహ స్వామి,స్వప్న పుట్టపాక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మంపై జరిగే దుష్ప్రచారాన్ని సంఘటితంగా ఎదుర్కోవాలి

### రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు




హనుమకొండ ప్రతినిధి జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య:అనాదిగా కొనసాగుతున్న సనాతన ధర్మాన్ని వ్యతిరేకించే శక్తులు ఆ ధర్మాన్ని చెడ్డవిగా చూపుతున్నాయని వాటిని సంఘటితంగా ఎదర్కోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు, బిఆర్యస్ సీనియర్ నేత కెప్టెన్ లక్ష్మీకాంతరావు పిలుపునిచ్చారు.వరంగల్ పబ్లిక్ స్కూల్ సమావేశ మందిరంలో ఆదివారంనాడు ఉదయం నిర్వహించిన ఆబోపా సంస్థ(ఆల్ బ్రాహ్మణ్ అఫిషియల్ %ఊ% ప్రొఫెషనల్స్ అసోసియేషన్ )తొమ్మిదవ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సనాతన ధర్మం సర్వే జన సుఖినోభవంతు అంటే అందరి హితాన్ని కోరుతుందని ఆయన స్పష్టం చేశారు.దేవదేతలు క్షత్రియులు, ఇతర వర్గాల వారైనప్పటి వారిని కొలిచేది ప్రజలందరని అదే అందులో ముఖ్యంగా బ్రాహ్మణులు, ఇతర వర్గాల ప్రజలని తెలిపారు.కొన్ని ప్రసార మాధ్యమాలలో ఈ అంశంపై పదేపదే డిబేట్లు జరగడం సనాతన ధర్మంపై ఎవరి అభిప్రాయాలను తెలపడం జరుగుతుంది. ఈ అంశంలో వక్రీకరించి మాట్లాడే సరైన సమాదానం చెప్పాలని కోరారు.తొమ్మిది సంవత్సరాల కాలంగా ఆబోపా అనేక కార్యక్రమాలు చేపట్టి సభ్యుల మన్ననలు పొందుతున్నదని కెప్టెన్ కొనియాడారు.సభాధ్యక్షులు ఆబోపా అధ్యక్షుడు లయన్ మోత్కూర్ మనోహర్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వార్షికోత్సవ వేళ సంఘంలో తమ వృత్తిలో సేవలంది ఉద్యోగ విరమణ చేసిన వారితో పాటు నిష్టాతులై వారిని ఎంపిక చేసి తగిన గుర్తింపు ఇస్తున్నట్లు తెలిపారు.ఈ సంవత్సరం ఈ అవార్డులు కడిపికొండకు చెందిన దివంగత కొండపర్తి కొండర్తి మాధవరావు రిటైర్డ్ టీచర్, కొండపర్తి సుధాకర్ రావు వాయుసేన మాజీ ఉద్యోగి స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు అందచేశారని తెలిపారు.కాకతీయ యూనివర్సిటీ గణిత శాస్త్ర మాజీ అధిపతి యస్.యస్.వి.యన్.శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణ కుటుంబాలు ఆర్థికంగా,ఉద్యోగ పరంగా నిలదొక్కుకోవాలంటే వారి ఆలోచనా విధానాలు మార్చుకోవాలని పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా జీవన విధానాన్ని అకవర్చుకోవాలని కాని పూర్వకులనుండి వస్తున్న సాంప్రదాయాలకు దూరం కాకుడదని కోరారు.
ఉత్తర భారతదేశంలో అనేకమంది బ్రాహ్మణులు ఉపాధిలేక తాము ఎంచుకున్న జీవన విధానం కొనసాగిస్తున్నారని తెలిపారు.తాను ఉద్యోగ విరమణ చేసిన తరువాత ఎక్కువ సమయాన్ని పేద వారికి తనకున్న పరిజ్ఞానాన్ని పెంచేందుకు అదేవిధంగా అష్టావధానాలకొరకు వెచ్చిస్తున్నట్లు తెలిపారు.
వాయు విభాగానికి చెందిన శ్రీహర్ష తన ఉద్యోగ జీవితంలో వాయుసేన ద్వారా దేశానికి సేవలను తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది వద్దిరాజు వెంకటేశ్వర రావు,సీనియర్ జర్నలిస్టు పి.వి.మదన్ మోహన్, చిట్టంపల్లిరవీందర్ రావు,కొండపర్తి రవీందర్,శ్రీనివాసరావు ముసిపట్ల,మోత్కూరి వెంకట్,ప్రవీణ్,జితేంద్రరావు, మహేందర్,ప్రవీణ్,ధరణీధర్ రావు,ముదిగొండ యస్ శర్మ, రంగారావు మల్లంపల్లి,కొండపర్తి శ్రీధర్ ,ఇందిరాదేవి,రమాదేవి, మంజుల,ప్రభతులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలతో సభ్యుల జీవితాల్లో వెలుగులు






### ఆటో కార్మికులతో 30 ఏండ్ల అనుబంధం

### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హన్మకొండ ప్రతినిధి జనవరి 19, మేజర్ న్యూస్ సూర్య:బాలసముద్రంలోని బీ ఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఆదివారం రోజున త్రిచక్ర పొదుపు, పరస్పర సహాయ సహకార సంఘం 4వ మహాసభ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమాన్ని సంఘం కో ఆర్డినేటర్ నేరెళ్ల రవీందర్ రెడ్డి, అధ్యక్షులు ఈసంపెల్లి సంజీవ సంయుక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ చీఫ్ విప్ బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై సహకార రంగం జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాసభ కార్యక్రమ ప్రారంభంలో చనిపోయిన ఆటో కార్మికులకు నివాళులు అర్పించారు. అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... కరోనా కష్టకాలంలో ఆటో కార్మికులకు అండగా నిలిచామని అన్నారు. ఒక్కరి కోసం అందరం అనే నినాదంతో త్రిచక్ర సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. నాడు సొసైటీ కొద్ది మందితో మొదలై వేల మందికి చేరుకుందని, నేడు సంఘం సంపద దాదాపు మూడున్నర కోట్లకు చేరుకుందని తెలిపారు. ఆటో కార్మికుల జీవితాలు మార్చేందుకే సొసైటీని బలోపేతం చేశానని అన్నారు. ఆటో కార్మికుల కుటుంబాలకు అండగా, వారి యోగక్షేమాల్లో, మంచి చెడుల్లో తోడుగా, అండగా ఉంటానని హామీ ఇచ్చారు.త్రిచక్ర సొసైటీని రాష్ట్రంలోనే ఆదర్శమైన సొసైటీని చేసేందుకు భవిష్యత్‌లో మరింతగా కృషి చేస్తామని తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో సభ్యులకు రుణాలు, బీమా, ఇతర సౌకర్యాలతో పాటు రానున్న రోజుల్లో ఆటో కార్మికులకు అవసరమైన సేవలన్నీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని వివరించారు. గతంలో ఆటో కార్మికులు రుణాలకు ఇబ్బందిపడేవారని, నేడు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రిచక్ర సొసైటీ ఆధ్వర్యంలో సులభంగా రుణాలు అందించడం జరుగుతోందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, కేసీఆర్ హయాంలో ఆటో కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఆటో కార్మికుల జీవితాలు ఆగం అయ్యాయని విమర్శించారు. ప్రపంచీకరణ నానాటికీ పెరుగుతున్న క్రమంలో సముహాలను కాపాడేందుకు సహకార రంగం దోహదపడుతుందని అన్నారు. చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు 20 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు. సంఘం బాధ్యులు సంఘం రిపోర్ట్‌ను చదివి వినిపించారు. అనంతరం సంఘం ఆర్థిక నివేదికను సభ్యులకు వివరించారు. కార్యక్రమ చివరిలో చనిపోయిన ముగ్గురు సంఘ సభ్యుల కుటుంబాలకు(సభ్యునికి రూ.1లక్ష ) 3 లక్షల విలువైన బీమా చెక్కులను అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులను శాలువా, మెమొంటోలతో సత్కరించారు. సంఘం సభ్యులకు బహుమతులు అందించారు.కార్యక్రమంలో కాకతీయ కో ఆపరేటివ్ ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపల్ యాకుబ్ నాయక్, అధ్యాపకులు రాజయ్య, త్రిచక్ర సంఘ ప్రధాన కార్యదర్శి మంద శ్రీధర్ రెడ్డి, కోశాధికారి చీకటి కుమార్, డైరెక్టర్లు కలకోట్ల జయరాం, బొల్లం సంజీవ, గుండా రమేష్, సభ్యులు రవీందర్, చక్రపాణి, గణేష్, దేవేందర్, సంజీవ , ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీ, నగదు అందజేత



భీమదేవరపల్లి, జనవరి 19(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. వారం రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో ముల్కనూర్ సీనియర్స్ టీం గెలుపొందారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ ఆదివారం గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి విజేత జట్టుకు రూ.10,016, రెండవ విజేత జట్టుకు రూ.5016 నగదు, ట్రోఫీ అందించారు. క్రీడలను ప్రోత్సహించేలా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కి రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణ, కొత్తకొండ ఆలయ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, కేర్ హాస్పిటల్ నిర్వాహకులు సహకారం అందించినట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ శివారెడ్డి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రాకేష్, నాయకులు ఎదులాపురం తిరుపతి, పోగుల శ్రీకాంత్, చిట్కూరి అనిల్, గుడికందుల రాజు, వల్లెపు మహేందర్, మాదుగుల గోపి, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల డిమాండ్స్ సత్వరమే పరిష్కరించాలి

## బికేయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు టి వెంకట్రాములు



హనుమకొండ ప్రతినిధి జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర ప్రభుత్వం తక్షణమే రైతుల డిమాండ్లను పరిష్కరించాలని, 51 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ ధల్లేవాలా దీక్షను విరమింపజేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఖన్నౌరిలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన జగ్జీత్ సింగ్ ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో, ఆయన ప్రాణానికి ముప్పు ఏర్పడటం చాలా కష్టమైన పరిస్థితి అవుతుందని వెంకట్రాములు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధంగా నిర్దేశించాలి, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి, గత ఆందోళనల సమయంలో ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాటిచ్చాడంటే తప్పకుండా చేయిస్తాడు అని చెప్పుకునే మోడీ నిజ స్వరూపం ఈ క్రింది చర్యల్లో స్పష్టం అవుతోందని వెంకట్రాములు ఆరోపించారు. వ్యవసాయ రంగ పరిరక్షణ, రైతు మరియు వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారంపై దేశవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతమవుతుండగా, కేంద్ర ప్రభుత్వం తక్షణమే సంఘ ప్రతినిధులతో చర్చలు జరిపి ఈ సమస్యలను పరిష్కరించకపోతే, జరగబోయే పరిణామాలకు జవాబుదారీగా ఉండాలని హెచ్చరించారు.

# పోలీసుల అదుపులో నలుగురు యువకులు..?

భీమదేవరపల్లి, జనవరి 19(మేజర్ న్యూస్ సూర్య):గంజాయి సేవిస్తున్న నలుగురు వ్యక్తులను వంగర పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు వ్యక్తులు గంజాయి సేవించే హుక్కా తో శనివారం పట్టుబడినట్లు తెలుస్తోంది. దీంతో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు తెలిసింది. వారి నుండి కొంత గంజాయి లభించడంతో మరింత లోతుగా విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు నేడు మీడియాతో తెలిపే అవకాశం ఉంది.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం మరో పోరాటం



## జిల్లా నాయకులు ఎం. చుక్కయ్య

హనుమకొండ ప్రతినిధి జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య:ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం మరో పోరాటం చేస్తుందని జిల్లా నాయకులు ఎం. చుక్కయ్య అన్నారు. సూర్జిత్ నగర్ వ్యవస్థాపక అధ్యక్షులు కారు ఉపేందర్ అధ్యక్షతన పార్టీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎం చుక్కయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వాలు అలసత్వం చేస్తున్నాయని, ఇప్పటికీ పూర్తయినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు వెంటనే కేటాయించాలని కోరారు. కాజీపేట మండలంలోని ప్రభుత్వ భూములను గుర్తించి వాటికి హద్దులు నిర్ణయించి కంచవేసి భూ కబ్జాదారుల నుండి ఆ భూములను రక్షించాలని లేనిచో రాబోవు కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలములోని పేద ప్రజలందరినీ సమీకరించి ప్రభుత్వ భూముల స్వాధీనానికి మరో భూ పోరాటానికి సిపిఎం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఆ పోరాటానికి ఇండ్లు ఇళ్ల స్థలాలు లేనటువంటి పేద ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. రేషన్ కార్డులు, అన్ని రకాల పెన్షన్లు అర్హులైన వారందరికీ మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో పార్టీ కాజీపేట మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, పార్టీ నాయకులు పిండి జజ్జాలు, కావట్టి కేతమ్మ, కురుకు రజిత, రేణికుంట్ల మయూరి, ఎండి షర్ఫుద్దీన్, రాజమ్మ, కే రంజిత్, లాసాని గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా సైన్స్ కమ్యూనికేషన్ వర్క్ షాప్ నిర్వహణ







హన్మకొండ ప్రతినిధి జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య:సైన్స్ కమ్యూనికేషన్ వన్ డే వర్క్ షాప్ విజయవంతంగా నిర్వహించ బడింది. ఈ వర్క్ షాప్‌ను బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్, ఎన్ఐటి వరంగల్, రాష్ట్రీయ ఆవిష్కార్ అభయాన్, స్కోప్ ప్రాజెక్టు, తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్, జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా కమిటీలు సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. ప్రధాన వక్తగా హాజరైన ఆచార్య రామరాజు జీవపరిణామ సిద్ధాంతం, సెన్స్ బయో మెటీరియల్స్ జనరేషన్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. డాక్టర్ రాములు జీవపరిణామ సిద్ధాంతాన్ని వివరిస్తూ, రుజువులతో వివరించారు. ఈ వర్క్ షాప్‌లో, ఎన్విరాన్మెంటల్ సబ్ కమిటీ కన్వీనర్ కె. బి. ధర్మ ప్రకాష్ గో గ్రీన్ బ్రీతింగ్ టుమారో అనే అంశంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. మీట్ ద సైంటిస్ట్ కార్యక్రమంలో భాగంగా, వర్క్ షాప్‌లో పాల్గొనినవారు తమ సందేహాలను ఆచార్య రామరాజు, రిటైర్డ్ అటవీ అధికారి కాజీపేట పురుషోత్తం చేత నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామంచ బిక్షపతి, జిల్లా నాయకులు పరికిపండ్ల వేణు, సుమలత, వకుళాభరణం శ్రీనివాస్, డాక్టర్ ప్రభాకర్ చారి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.